VISALAANDHRA Phone 6376

ఉదయం

Regd. No. H. 203

విశాలాంధ్ర

సంపుటి 17, సంచిక 179] విజయవాడ 9—10—1967 సోమవారం [4 పేజీలు 12 పై.

"విశాలాంధ్ర" చందా వివరాలు

స్పెషల్ కన్సెషనురేటు అక్టోబరు నెలలో మాత్రమే

	టౌంటు ద్వారా		పోస్టు ద్వారా
సంవత్సరానికి	రు. 40-00	...	రు. 45-00
6 నెలలకు	రు. 21-00	...	రు. 23-00
3 నెలలకు	రు. 11-00	...	రు. 13-00

పశ్చిమాసియా సమస్యా పరిష్కారానికి భారత ప్రధాని సూచన

బెల్గ్రేడ్, అక్టోబరు 7

ఇజ్రాయిల్ బలగాలు జూన్ 4 నాటి స్థానాలకు ఉప సంహరించబడి - పాలస్తీనా కాందిశీకుల సమస్య పరిష్కరించబడితే మాత్రమే పశ్చిమాసియా సమస్య పరిష్కరించబడుతుందని యుగోస్లావియా వార్తాసంస్థ 'టాంజుగ్' కిచ్చిన ఇంటర్వ్యూలో భారత ప్రధాని ఇందిరాగాంధీ చెప్పారు

రాష్ట్రంలో ధాన్య సేకరణ ధరల పెంపు

క్వింటాలుకు ఒకటికి సన్నాలు రు. 55 లు - ముతక రకాలు రు. 46 లుగా నిర్ణయిస్తూ ప్రభుత్వ ప్రకటన

కొత్త ధరలు అక్టోబరు 10నుండి అమలులోకి వస్తాయని రెవిన్యూమంత్రి వెల్లడి

హైదరాబాద్, అక్టోబరు 8

67-68 సంవత్సరానికి రాష్ట్రంలో సన్నరకం వడ్లకు రు 55 లు, ముతకరకం ధాన్యానికి రు 46 లు ధాన్యసేకరణ ధరలుగా నిర్ణయించారు. ఇప్పుడు అమలులోవున్న ధాన్యసేకరణ ధరలకన్నా కొత్తధరలు క్వింటాల్‌కు ఆయా రకాలనుబట్టి 50 పైసలనుండి రు 5-50 ల వరకు అధికంగా వుంటాయి

ధాన్య సేకరణ ధరల హెచ్చింపుపై ప్రభుత్వ నిర్ణయాన్ని రాష్ట్ర సివిల్ సప్లయిస్ మంత్రి శ్రీ వి. బి. రాజు నేడిక్కడ పత్రికా గోష్ఠిలో చెప్పారు.

కొత్త ధరలు అక్టోబరు 10 వ తేదీనుండి అమలులోకి వస్తాయని ఆయన చెప్పారు.

1966 - 67 వ సంవత్సరంలో తొలుత నిర్ణయించిన ధాన్యసేకరణ ధరను క్వింటాల్‌కు నాలుగురూపాయలు హెచ్చిస్తూ ఏప్రిల్‌లో రాష్ట్రప్రభుత్వం ఒకటి ప్రకటన చేసింది

ఇప్పుడు ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయంతో ధాన్య సేకరణ ధర మరికొంత పెరిగింది.

ఈ సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం పది లక్షల టన్నుల ధాన్యాన్ని సేకరించాలని అనుకుంటున్నది.

కేంద్రప్రభుత్వ నిర్ణయాలకు అనుగుణంగానే రాష్ట్రంలో ధాన్యసేకరణ ధరలు పెంచబడినట్లు రాష్ట్ర సివిల్ సప్లయిస్ మంత్రి శ్రీ వి. బి. రాజు నేటి పత్రికా గోష్ఠిలో చెప్పారు.

ధాన్యాన్ని సన్నం-సాధారణరకం-ముతక అనే విధంగా మూడు తరగతులుగా విభజిస్తున్నామని, గతంలో వున్న సన్నంలో రెండురకాలు ముతకలో మూడు రకాలు అన్న విభజన ఇప్పుడు రద్దవుతుందనీ చెప్పారు.

ఎరువుల ధరల పెంపుదల తదితర వ్యవసాయ ఖర్చులు పెరుగుదల దృష్ట్యా ధాన్యసేకరణ ధరలు పెంచామని ఉత్పత్తిదారులకు గిట్టుబాటైన ధర చేతి కందకపోతే రైతులు వాణిజ్య పంటలకు మళ్ళే ప్రమాదం కలదని శ్రీ వి. బి. రాజు అన్నారు. ప్రభుత్వ ధాన్యసేకరణ విధానం అటు రైతుల, ఇటు వినియోగదారుల ప్రయోజనాల రక్షణను పరిగణనలోకి తీసుకొని రూపొందింపబడిందని ఆయన అన్నారు.

ప్రస్తుతం అమలులో వున్న ధరలు క్వింటాల్ ఒకటింటికి (సన్నరకం - 1) రు 53-50 - (సన్నరకం - 2) రు 48-50, ముతకరకం (1) రు 45-50 ముతకరకం (2) రు 45 - ముతకరకం (3) రు 41

అక్టోబరు 10 నుండి అమలులోకి వచ్చే ధరలు

సన్నరకం రు 55,

ముతక రకాలు రు 46.

అమెరికా ప్రజలలో పెరుగుతున్న శాంతి వాంఛ

'న్యూయార్క్ టైమ్స్' ప్రకటన

న్యూయార్క్, అక్టోబరు 8

వియత్నామ్‌లో యుద్ధ విస్తరణ విధానాన్ని అనుసరిస్తున్న అమెరికా ప్రభుత్వంపట్ల ప్రజలలో వ్యతిరేకత క్రమేణా అధికమవుతున్నదని 'న్యూయార్క్ టైమ్స్' పత్రిక నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణలో తేలింది.

ఈ సమస్యపై అమెరికన్ ప్రజలలో విభేదాభిప్రాయాలున్నవని, అమెరికావంటి అగ్రరాజ్యం సైనిక పాటవం దక్షిణవియత్నామ్ జాతీయ సమైక్యతకు సైన్యం మరియు ఎయిర్ యాక్షన్‌కు అనికరాబడిపోతున్నదే అన్న అనుమాన భారం అమెరికన్ ప్రజలను పీడిస్తున్నదని ఆ పత్రిక వ్యాఖ్యానించింది.

ఈ ప్రజాభిప్రాయ సేకరణలో 2468 మంది గమనించినట్లు, సెనేటర్లు, ప్రజా సభ్యుల అభిప్రాయాలను 'న్యూయార్క్ టైమ్స్' సంపాదించింది. వారిలో మూడింట రెండు వంతుల వియత్నామ్ యుద్ధం పట్ల అమెరికన్ ప్రజలలో వ్యతిరేకత ప్రజలుతున్నదని [illegible]

మరొక బౌద్ధసన్యాసిని ఆత్మహననం

వియత్నామ్, అక్టోబరు 8

బౌద్ధమత వ్యవహారాలలో దక్షిణ వియత్నామ్ ప్రభుత్వ జోక్యానికి నిరసనగా 50 సంవత్సరాల బౌద్ధ సన్యాసిని నేడు సెకాంగ్‌డెల్టా ప్రాంతంలోని సాటెల్ పట్టణంలోని బౌద్ధ విహారంలో ఆత్మహననం చేసుకొన్నది.

గత మంగళవారం నాడు 21సంవత్సరాల బౌద్ధ సన్యాసిని ఇలాగే ఆత్మహననం చేసుకొన్న సంగతి పాఠకులకు విదితమే

ఘానాపతికి పదవి పొడిగింపు?

హైదరాబాద్, అక్టోబరు 8

ఆంధ్రప్రదేశ్ గవర్నరుగా తత్కాలికపదవీ నిర్వహణ చేయవలసిన శ్రీ ఘానాపతికి, "ఎప్పటికీ ఆ పదవిలో కొనసాగుతా"రని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడిక్కడి విలేకరులతో మాట్లాడుతూ తెలిపారు.

ఈ అంశంపై విలేకరులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానం చెప్పుతూ లాడుపోరు.

కలకత్తా సమీపంలో రెండు రైళ్లు ఢీ

కలకత్తా, అక్టోబరు 8

నిన్న కలకత్తా సమీపంలోని కూచ్, బాంకపూర్ స్టేషన్ల మధ్య రెండు రైళ్ళు ఢీకొనగా పన్నెండుమంది గాయపడారు. అందులో ఆరుగురికి బలమైన గాయాలు తగిలాయని రైల్వే అధికారులు ప్రకటించారు.

బ్రిటిషు మాజీ ప్రధాని అట్లీ మృతి

రాష్ట్రపతి ప్రభృతుల సంతాప ప్రకటనలు

లండన్, అక్టోబరు 8

బ్రిటిష్ మాజీ ప్రధాని లార్డ్ అట్లీ నేడు ఆసుపత్రిలో కన్నుమూశారు.

అట్లీ వయస్సు 84 సంవత్సరాలు. ఆయన మరణం లోతుగా వెస్ట్‌మినిస్టర్ ఆసుపత్రిలో చికిత్సపొందుతూ వచ్చారు.

7 వ తేదీ నుంచి ఆయన ఆరోగ్య పరిస్థితి విషమించింది.

రాష్ట్రపతి సంతాపం

న్యూఢిల్లీ, అక్టోబరు 8

భారత దేశానికి స్వాతంత్ర్యం ప్రదానం చేయడంలో అట్లీ చారిత్రక పాత్రను వహించారని రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్ నేడు బ్రిటిష్ రాణి ఎలిజబెత్ పేర పంపిన సంతాప సందేశంలో పేర్కొన్నారు.

శ్రీ మురార్జీ దేశాయ్ కూడా ఒక సంతాప ప్రకటన చేశారు.

రాజాజీ సంతాపం

"బ్రిటన్‌లోని నుంచి స్వతంత్రులే ఒకరు నిష్క్రమించారు." అని మాజీ భారత గవర్నరు జనరల్ శ్రీ రాజాజీ అట్లీ మరణంపై వ్యాఖ్యానించారు.

'భారత దేశానికి స్వాతంత్ర్య ప్రదానం చేసిన వ్యక్తి శ్రీ అట్లీ. ఆయనమంచి వారు ఎముకలేని జాలిగలవారు." అని శ్రీ రాజాజీ అన్నారు.

"నేను హృదయపూర్వకమైన జోహార్లను అర్పిస్తున్నాను" అని శ్రీ రాజాజీ అన్నారు.

సాటో సైగాన్ సందర్శనకు తీవ్ర నిరసన

టోకియోలో పెద్ద ప్రదర్శన

టోకియో, అక్టోబరు 8

దక్షిణ వియత్నామ్‌ను సందర్శించడానికి జపాన్ ప్రధాని ఇనాకుయాటో నేడక్కడ నుంచి బయలుదేరిన సమయంలో వేలాది విద్యార్థులు పెద్ద ఆందోళన ప్రదర్శన జరిపారు. ఈ సందర్భంలో రెండు పోలీసు వ్యాన్‌లు దగ్ధమయినవి ఒక విద్యార్థి ప్రాణాలు కోల్పోయాడు

గత ఏడేళ్ళలోగా ఇంత పెద్ద గలాటా జపాన్‌లో జరగలేదని రాయిటర్ విలేకరి వ్యాఖ్యానిస్తున్నాడు.

ఆరు పోలీసు కారులు - విద్యార్థులు నిప్పు పెట్టారు.

జపాను ప్రధాని దక్షిణ వియత్నామ్ సందర్శనను జపాను కమ్యూనిస్టు పార్టీ, సోషలిస్టు పార్టీలు తీవ్రంగా ఖండిస్తున్నాయి.

సిక్కిం సరిహద్దులో చైనా కాల్పులు

ఉత్తరప్రదేశ్ కమ్యూనిస్టు సమితి నిరసన

లక్నో, అక్టోబరు 7

సిక్కిం, భోటాన్‌వద్ద ఇటీవల చైనా సైన్యాలు జరిపిన కాల్పులను ఉత్తరప్రదేశ్ కమ్యూనిస్టు సమితి ఖండించింది.

చైనా నాయకులు తలపెట్టిన ఈ కాల్పులు మరో మజిలీ భాగమయినవానాలని, లేదా చైనా అంతర్గత కల్లోలాలనుండి ప్రజల దృష్టిని మరల్చడానికి చేసిన పనయినా అయి వుండాలి" అని రాష్ట్రసమితి ఆమోదించిన తీర్మానం పేర్కొన్నది.

చైనా నాయకుల ఎత్తుగడ ప్రమాదకరమైనదనీ, భారతీయ వ్యతిరేక, శాంతి వ్యతిరేక చైతన్యాన్ని ఈ తీర్మానం గట్టిపరచింది.

సరిహద్దు కాల్పుల్లో మరణించిన భారతీయ జవానులకు జోహార్లు అర్పించింది.

ఉత్తరప్రదేశ్ ప్రభుత్వంలో కమ్యూనిస్టు మంత్రుల కొనసాగింపు సమస్య

ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి చర్చ

లక్నో, అక్టోబరు 7

ఉత్తరప్రదేశ్ ఐక్యసంఘటన ప్రభుత్వం గతంలో ప్రకటించినట్లు, భూమిస్థిరీకరణ చట్టం ఇవ్వనిపక్షంలో, మంత్రివర్గం నుండి కమ్యూనిస్టు సభ్యులు ఉపసంహరించుకోవాలనే అంశంపై నేడిక్కడ ఉత్తరప్రదేశ్ కమ్యూనిస్టుసమితి సమావేశంలో చర్చ ప్రారంభమైంది.

ఉత్తరప్రదేశ్ ఐక్యసంఘటన ప్రభుత్వం నడతిపై కేంద్రకమ్యూనిస్టు కార్యవర్గ అభిప్రాయాలను, అదేశాలను, తీర్మానాన్ని కేంద్ర కార్యవర్గసభ్యులు, సెక్రటేరియట్ సభ్యులు జన శ్రీ బూపేష్‌గుప్తా నేటి సమావేశంలో వివరించారు.

భూమిస్థిరీకరణకు సంబంధించి ఐక్యసంఘటన ప్రభుత్వం, తాను ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోకపోతే, ప్రజా విశ్వాసాన్ని కోల్పోయితీరుతుందని, అందరిస్థితులో కమ్యూనిస్టు వార్జీ ఐక్య సంఘటన ప్రభుత్వంలో భాగస్వాములుగా పుండటం ఏమాత్రమదని శ్రీ బూపేష్‌గుప్తా చెప్పారు.

గతంలో ప్రభుత్వం ప్రకటించిన విధంగా 6½ ఎకరాలలోపుభూములుగలవారికి 50 శాతం శిస్తురాయితీ ప్రకటించి, ఆ విధానాన్ని ఎప్పుడు కరెక్టుగా అనుసరిస్తే అప్పుడు మరుసటిరోజే ఐక్యసంఘటన ప్రభుత్వం నుండి కమ్యూనిస్టు మంత్రులు ఉపసంహరించుకోవాలని ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి

(మిగతా 3 వ పేజీలో)

పెకింగ్‌లో ఇండొనీషియా దౌత్య ప్రతినిధుల నిర్బంధం

జకార్తా, అక్టోబరు 8

చైనా ప్రభుత్వం పెకింగ్‌లోని 8 మంది ఇండొనీషియన్ దౌత్య ప్రతినిధులను నిర్బంధంలో వుంచినదని. వారిని విడుదల చేసే వరకు జకార్తాలోని చైనా దౌత్య ప్రతినిధులను తాము విడుదల చేసేది లేదని ఇండొనీషియా విదేశాంగ మంత్రి అదం మాలిక్ నేడిక్కడ ప్రకటించారు.

విజయపురిలో మార్క్సిస్టు పార్టీకి 10మంది రాజీనామా

భారత కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వానికి విజ్ఞప్తి

విజయపురి, అక్టోబరు 8

మార్క్సిస్టుపార్టీ ముఠాతత్వానికి అలవాలమైపోయింది. ముఠాలకట్టడం అసాధ్యమైపోయింది. మాటల్లో బహుజనవాదం చేతల్లో నియంతృత్వం కార్యక్రమాలు చేయడం త్రిందీ నాయకత్వం నుండి ప్రతి నాయకత్వం వరకూ పరిపాటి అయింది.

ఇదంతా అనుభవపూర్వకంగా గ్రహించి నందు. అందుచేత మార్క్సిస్టుపార్టీకి రాజీనామా యిస్తున్నాం"అని విజయపురి సభ్యులు మార్క్సిస్టు పార్టీకి 10 మంది సభ్యులు ఈనెల 3 వ తేదీన రాజీనామాలిచ్చి ఒక లేఖలో తెలిపారు.

రాజీనామా లిచ్చినవారిలో యీ క్రింది వారున్నారు.

(1) యం. సుబ్బరామి. (2) ఆనంద్ (3) షేక్ సుబాబూజీ. (4) ఎం. అంకోని. (5) జె అతిశ్వరరావు. (6) సైదా. (7) షేక్‌బాషర్. (ఏ రాష్ట్రానికి చెందిన సభ్యులు)

(మిగతా 3 వ పేజీలో)

ప్రైవేట్ పరిశ్రమలకు రు. 58 కోట్ల మేరకు ఆర్డర్లు

రైల్వే మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, అక్టోబరు 8

దేశంలో ఏర్పడిన ఆర్థిక మాంద్యం వల్ల దుస్థితిలో పడిన ప్రయివేట్ పరిశ్రమలను కాపాడడానికి వాగ్దాన, తదితర పరికరాల కోసం రైల్వేలు రు 58 కోట్ల మేరకు ఆర్డర్లు యివ్వగలిగినట్లు రైల్వే మంత్రి కె. సి. ఎమ్. పూనాచా నేడు ప్రకటించారు.

వచ్చే సంవత్సరానికి రైల్వేలకు 26 వేల వాగన్లు అవసరమవుతాయని ఆయన తెలిపారు.

ఈ సంవత్సరంలో 21 వేల వాగన్లను అప్పగ్గా, ఇంతవరకు 5 వేల వేగన్లను మాత్రమే ప్రయివేట్ పరిశ్రమలు సరఫరా చేయగల్గినవని ఆయన పేర్కొన్నారు.

రైల్వేలు యివ్వే ఆర్డర్లను పురస్కరించుకొని, ప్రయివేట్ పరిశ్రమలు అధిక మొత్తాన్ని ఎదుర్కొనవలసినదని ఆయన అన్నారు.

అవసరమైతే జాన్సన్‌ను ఓడించండి!

అమెరికా ప్రజలకు అధ్యక్షుని మాజీ సలహాదారు సూచన

వాషింగ్టన్, అక్టోబరు 8

వియత్నామ్ యుద్ధానికి అమెరికా అధ్యక్షులు జాన్సన్ స్వస్తి చెప్పకపోతే, వచ్చే ఎన్నికలలో ఆయనను విధ్వంసం ఓడించాలని డెమొక్రాటిక్ పార్టీ మేధావి, అధ్యక్షుని మాజీ సలహాదారు ఆర్థర్ షెలింగ్ నేడిక్కడ వియత్నామ్ యుద్ధ వ్యతిరేక జాతీయ వేదికపైనుంచి ప్రసంగిస్తూ హెచ్చరించారు.

జాన్సన్ ప్రభుత్వం అనుసరిస్తున్న వియత్నామ్ యుద్ధ విస్తరణ విధానం ఘోరంగా విఫలమైందని, దీనికంటే అమెరికా ఏకపక్షంగా మూట ముల్లె సర్దుకొని, దక్షిణ వియత్నామ్ నుంచి దుకాణం ఎత్తివేయడమే మంచిదని ఆయన అన్నారు.

ఉత్తర వియత్నామ్‌పై బాంబు దాడులను నిలిపివేసి, దక్షిణ వియత్నామ్‌లో పోరాట ఉధృతిని తగ్గించి, శాంతి సంప్రతింపులు ప్రారంభించడం ద్వారా వియత్నామ్ సమస్యను పరిష్కరించాలని ఆయన సూచించారు.

కేరళ ప్రభుత్వంపై మార్క్సిస్టుల విమర్శ

కన్నూర్, అక్టోబరు 8

కేరళ ప్రభుత్వాన్ని, ముఖ్యంగా మార్క్సిస్టు నాయకుడు శ్రీ నంబూరిపాద్ నిర్వహిస్తున్న హోం మంత్రిత్వ శాఖను నిశితంగా విమర్శిస్తూ కన్నూర్ జిల్లా మార్క్సిస్టు వార్జీ కార్యకర్తల వర్గం ఒక పత్రికా ప్రకటన విడుదల చేసింది.

కార్మిక వివాదాల్లో పోలీసులను ఉపయోగించరాదనేది ఐక్య సంఘటన ప్రభుత్వ అంగీకృత విధానం కాగా, ఆ విధానాన్ని ఉల్లంఘించి కన్నూర్ జిల్లాలో బల్లియట్టం పయిపుడ్ ఫ్యాక్టరీ కార్మికులపైన్నే సంఘర్షణకు కార్మికులను ఆహ్వానించేసి. మోపేడ సెంబుకు తోడ్పడ్డారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

కార్మిక వివాదాలలో పోలీసు జోక్యానికి మార్క్సిస్టుపార్టీ వ్యతిరేకంగా కేరళ ప్రభుత్వము తన స్థానాన్ని ఉల్లంఘించి పోలీసులను కార్మికులకు వ్యతిరేకంగా పెట్టబడివారి యజమానుల ప్రయోజనాలను పరిరక్షించేందుకు పంపిందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

బల్లియట్టం పయిపుడ్ ఫ్యాక్టరీ కార్మికులు పెన్షనుకు 21 నుండి అవసరమైన కనీస వేతనాన్ని డిమాండ్ చేస్తూ, ఫ్యాక్టరీలో బైలాయింపుసత్యాగ్రహం ప్రారంభించారు. యజమాన్యం పోలీసు బలగాలను రక్షణను కోరింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ నంబూరిపాద్ కార్మిక బైలాయింపును ఉపసంహరింపవలసిందిగా సత్యాగ్రహాన్ని నిర్వహిస్తున్న ఎస్.టి.యు.సి. నాయకులను కోరినది. అయితే వారు నిరాకరించడంలో అక్టోబరు 4న కార్మికులను పోలీసులచే తొలగించి వేశారని వార్త తెలుపుతున్నది.

మంత్రులపై న్యాయ విచారణ అనవసరం

కేరళ ఆర్.ఎస్.పి. మంత్రి స్పష్టీకరణ

కాలికట్, అక్టోబరు 7

కొద్దిమంది మంత్రులపై ఎవరో కొంత మంది కొన్ని అస్పష్టమైన ఆరోపణలు చేస్తే వాటిమీద విచారణ జరిపిందనవసరం లేదని తాను అభిప్రాయ పడుతున్నట్లు కేరళ ఆర్.ఎస్.పి. రెవిన్యూ మంత్రి శ్రీ టి. కె. దివాకరన్ ఈ రాత్రి ఇక్కడ పత్రికా విలేకరులతో అన్నారు.

ఇటువంటి ఏవిధమైన విచారణకూడా ఒక కొత్త సంప్రదాయాన్ని ఏర్పాటు చేయాలన్న ఉద్దేశ్యంతో మాత్రమే. అనవసర కాలయాపన, ధనవ్యయంగా ఆయన త్రోసిపుచ్చారు.

వార్సా కెడుతూ ప్రధాని ఇందిర మాస్కో చేరిక

కొసిగిన్‌తో రెండు గంటలపాటు చర్చలు

న్యూఢిల్లీ, అక్టోబరు 8

పోలెండ్, యుగోస్లావియా, బల్గేరియా, రుమేనియా తదితర తూర్పు ఐరోపా దేశాలలోనూ, ఐక్య అరబ్ రిపబ్లిక్‌లోనూ 14 రోజులపాటు పర్యటన చేసేనిమిత్తం భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడిక్కడ నుండి బయలుదేరి మాస్కో వెళ్ళారు

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి వార్సా వెళుతూ నేడు మాస్కోలో ఆగినారు.

అమెరికా కలుగజేసుకొనవానికి సోవియట్ ప్రధాని కొసిగిన్, విదేశాంగమంత్రి గ్రోమికో విమానాశ్రయానికి వచ్చారు.

ప్రధాని ఇందిరాగాంధి సోవియట్ ప్రధాని కొసిగిన్‌తో కలిసి, విమానాశ్రయం నుంచి మాస్కో నగరానికి బయలుదేరారు. వారిద్దరు విందు సమయంలో 2 గంటలపాటు తర్చలు జరుపుకొన్నారు.

పాలం విమానాశ్రయంలో కేంద్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులు, కొందరుముఖ్య మంత్రులు, భారత ప్రధానికి వీడ్కోలిచ్చారు.

శ్రీమతి ఇందిరాగాంధీ మాస్కోకు బయలుదేరి వెళ్ళేముందు ఎత్తికా విలేకరులతో మాట్లాడుతూ, 'మనుషుల్ల ఎవరైనా స్నేహాన్ని ప్రదర్శిస్తే, వారిపట్లకూడా మనం మిత్రత్వపైఖరినే ప్రదర్శిస్తాం' అన్నారు.

సోవియట్ ఎర్పడ్డానంతరం పాక్ అధ్యక్షుడు అయూబ్, భారత్‌పట్ల మిత్రత్వాన్ని పాకిస్తాన్ కాంక్షిస్తున్నట్లు చేసిన ప్రసంగాలను ప్రస్తావిస్తూ ఆమె పై విధంగా చెప్పారు. 'వాడు చెప్పేదానికి వాడు కట్టుబడి వుంటారనే ఆశిస్తున్నాను' అని ఆమె అన్నారు.

మాస్కో విమానాశ్రయంలో భారత ప్రధాని మూడుగంటలపాటు ఉంటారు. ఆ సమయంలో ఆమె సోవియట్ ప్రధానితో అత్యంత చర్చలు జరుపుతారు.

"యూరప్ యూరోప్ దేశాల నాయకులతో తాను జరుపనున్న చర్చలకు నిర్దిష్టమైన ఎజెండా అంటూ లేదని ఆమె చెప్పారు.

ప్రపంచ పరిస్థితులను, అలాగే ప్రతి ఒక్కరికీ ఆందోళన కల్గిస్తున్న వివాదాలను గురించి ఆయా దేశాల నాయకులతో చర్చిస్తానని ఆమె అన్నారు.

వియత్నాం సమస్యను ప్రస్తావిస్తూ ఉత్తర వియత్నాంపై అమెరికా బాంబుదాడులను నిలిపివేస్తే, శాంతిచర్చలు సాధ్యమనే భారత ప్రభుత్వ వైఖరిని ఆమె పునరుద్ఘాటించారు.

ఉత్తర వియత్నాంనుండి ఇంకు కనుగుణమైన సూచన ఏమైనా వచ్చిందా అన్న పత్రికా విలేకరుల ప్రశ్నకు సమాధానమిస్తూ 'అలాంటి ప్రకటనలు ఎవరైనా చేస్తారని నేను అనుకోను, ప్రసంగంలోని పెక్కు దేశాలలో తన అభిప్రాయం వ్యక్తమౌతున్నది. బాంబులదాడి ఆగిపోతే, శాంతి చర్చలకు మంచి అవకాశ మేర్పడుతుంది.' మనం చెప్పగల్గినదల్లా ఇదే. ఇలాంటి అవకాశాన్ని ఉపయోగించుకో, శాంతి సాధించవలసిన అవసరం ఎంతైనా వుంది, అని ఆమె అన్నారు.

'హెల్సింకా ఒక స్వతంత్రదేశం' అని అన్నప్రధాని శ్రీ మొరార్జీ చేసిన ప్రకటనను వివరించవలసిందిగా పత్రికా విలేకరులు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని కోరగా మాటా సమాధానం చెప్పకుండా తప్పుకుంటూ భారత ప్రభుత్వవైఖరి మీకు తెలుసు అని అన్నారు.

భారత ప్రధాని, బల్గేరియా, రుమేనియా లను సందర్శించడం ఇదే ప్రథమం.

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలో చర్చలు

న్యూఢిల్లీ, అక్టోబరు 7

వివిధ రాష్ట్రాల కాంగ్రెస్‌పార్టీల పని తీరును గురించి ఆయారాష్ట్రాల ప్రతినిధులు నేడు కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ సమావేశంలో నివేదిక లిచ్చారు. సంస్థను పటిష్టం చేసేందుకు ముఖ్యంగా క్రింద స్థాయిలో తీసుకోవలసిన చర్యలను గురించి నేటి సమావేశంలో చర్చించారు.

జనరల్ ఎన్నికల అనంతరం కాంగ్రెస్ పార్టీ నుండి పెక్కు మంది సభ్యులు త్రిపక్షాలకో వెళ్ళడంవల్ల తీవ్రమైన కొత్త సమస్యలు ఉత్పన్నమయినవి. ఈ సమస్యలను సమావేశంలో చర్చిస్తామన్నారు. ఆలిండియా పత్రికా విలేకరులతో చెప్పారు.

కాంగ్రెస్‌పార్టీ - బి. ఎస్. టి యు. సి. ల సభ్య సమాచార, సహకార్యాల నిమిత్తం కార్మికసంఘాలన్ని ఏర్పాటు చేయాలనే శాస్త్రీయ సిఫార్సును కార్యవర్గం ఆమోదించింది.

కాంగ్రెస్ వార్జీ, ఐ. ఎన్. టి. యు. సి సంస్థల ప్రతినిధులతో, ఎ.ఐ.సి.సి.సి.సి. అధ్యక్షుడైన జీజీవిలు, సంయుక్త కమిటీలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

కాంగ్రెస్ కార్యవర్గం తిరిగి రేపు ఉదయం సమావేశం కానున్నది.

డాక్టర్ లోహియా స్థితి ఆందోళనకరం

— డాక్టర్ల ప్రకటన

న్యూఢిల్లీ, అక్టోబరు 8

కొద్దిరోజులుగా అస్వస్థులుగా వున్న ప్రముఖ నాయకులు డాక్టర్ రామమనోహర్ లోహియా పరిస్థితి నేటి ఉదయం మరింత ఆందోళనకరంగా వున్నట్లు ఆయనకు చికిత్స చేస్తున్న వైద్యులు ప్రకటించారు.

మూత్రపిండాలకు సంక్రమించిన వ్యాధి ఎంతో ముదిరిందనీ, మూత్రాశయ ఆకస్మిక తీవ్రమైన జ్వరంతో బాధపడుతున్నారని వారు తెలియజేశారు.

"ఆయన పరిస్థితి క్షీణిస్తున్నది" అని లోహియాకు చికిత్స చేస్తున్న వైద్యులు ఒకరు అన్నారు.

క్షీణిస్తున్న లోహియా పరిస్థితి పని గంటలు గడవకముందే ఆయన చికిత్స పొందుతున్న సర్వింగ్‌హోమ్ వద్దకు వస్తున్నారు.

నెమ్మదిగా నుంచి ఇద్దరు నిపుణులు వాటాన్నుంచి నుండి నిపుణులు, వారి సలహాలు తీసుకుంటూ లోహియాను పరీక్షించడానికి ఢిల్లీ రప్పించారు.

అండన్‌లోని డాక్టరు నెల్సన్‌తో బ్రంక్ ఇలిహోల్‌లో మాట్లాడి సలహాలు కూడా తీసుకున్నారు.

తమ దేశాలనుంచి అవసరమైతే నిపుణులైన వైద్యులను ఢిల్లీ రప్పించ గలమని సోవియట్ రాయబార కార్యాలయం వారు చెప్పారు. పశ్చిమ జర్మనీ రాయబార కార్యాలయంవారు చెప్పారు

మాస్కోనుంచి, పశ్చిమ జర్మనీ నుంచి నిపుణులైన ఇద్దరు వైద్యులు ఢిల్లీ వస్తున్నట్లు తెలుస్తున్నది. వీరిద్దరు ఢిల్లీ రావడానికి ఉపరాష్ట్రపతి శ్రీ మురార్జీ అనుమతి యివ్వాలి.

రాష్ట్రపతి డాక్టరు హుసేన్ నేటి సాయంత్రం వెల్లింగ్టన్ ఆసుపత్రికి వెళ్ళి, డాక్టరు లోహియాను చూశారు.

★ విశాలాంధ్ర' మాసోత్సవ సందర్భంలో చందా ప్రత్యేక తగ్గింపు రేట్లు గమనించారా? ★

నాయితికి, మీగ్రామలైబ్రరీకి విశాలాంధ్ర వస్తున్నదా, లేనిచో వెంటనే చందాకట్టండి!

విశాలాంధ్ర

నదీజలాల పంపిణీ : కేంద్ర ప్రభుత్వ బాధ్యత

ప్రధాని సమక్షంలో జరిగిన ఆంధ్ర మహారాష్ట్ర, మైసూరు ముఖ్య మంత్రుల సమావేశంలో వాద ప్రతివాదాలు, తర్జనభర్జనలు జరిగాయి. కాని ఫలితం శూన్యం.

'తిరిగి సమావేశ మౌదామన్న' భరతవాక్యంతో ప్రధాని ఇందిరాగాంధి ప్రస్తుతసమావేశాన్ని వాయిదా వేశారంటే కృష్ణాగోదావరి నదీజలాలపంపిణీ సమస్య నానాటికి విషమరూపం దాల్చుతున్నదనే ఎంచవలసి వుంటుంది.

లోగడ బొంబాయి- మద్రాసు రాష్ట్రాలమధ్య, మైసూరు-హైదరాబాద్ సంస్థానాలమధ్య నదీజలాల పంపిణీ విషయమై ఒప్పందాలు జరిగాయి. ఆఒప్పందాలతోపాటు కేంద్రంలో కాంగ్రెసుప్రభుత్వం ఏర్పడిన తర్వాత జరిగిన 1951 ఒప్పందాన్ని కూడా మహారాష్ట్ర మైసూరు ప్రభుత్వాలు తోసి పుచ్చాయి చివరకు కేంద్ర ఇరిగేషన్ మంత్రి తీర్పును కూడ అవి ఖాతరు చేయడం లేదు

నాగార్జునసాగర్ డామ్‌పై క్రెసుగేట్ల నిర్మాణానికి అడ్డుతగులుతూ కోరుకు వెడతామని బెదిరించుతున్నాయి 1951 ఒప్పందం ప్రకారం నాగార్జునసాగర్ రిజర్వాయరుకు 264 శతకోటి ఘనపుటడుగుల నీరు కేటాయించబడింది. క్రెస్టుగేట్లు నిర్మించినప్పటికీ 120 శ ఘ అడుగుల నీటిని మాత్రమే నిల్వచేస్తుంది అందుచేత మైసూరు, మహారాష్ట్రాల వాదనలు ఏమాత్రం సబబుకాదు

నాగార్జునసాగర్ మొదటి దశ అంచనాల ప్రకారమే 22 లక్షల ఎకరాలకు నీటిని అందించవలసి వుంది. క్రెస్టుగేట్లు నిర్మించి నపుడే అది సాధ్యపడుతుంది. గేట్ల నిర్మాణాన్ని ఆపుచేయడమంటే మొదటి దశలో వాగ్దానం చేసిన భూములకు సైతం సక్రమంగా నీరు సప్లయి కాదు అందుచేత లక్షలాది ఎకరాల పంట భూమికి నష్టం జరుగుతుంది. తద్వారా ఆహారకొరతతో బాధపడుతున్న మనదేశ ప్రయోజనాలే దెబ్బతింటాయి

పడమటి కనుమలలో బయలుదేరిన కృష్ణా - గోదావరి నదులకు ఎగువ భాగాన మైసూరు, మహారాష్ట్రాలు వున్నాయి దిగువను ఆంధ్రప్రదేశ్‌లో నిర్మించే రిజర్వాయర్లు సముద్రంలోకి వృధాగా పోతున్న నీటిని నిల్వచేసేందుకే వినియోగించుతాయి. ఎగువప్రాంతాల ప్రజలు నదుల నీటిని వినియోగించుకోడానికి ఏవిధంగానూ ఆటంకం కాజాలవు అందుచేత నాగార్జునసాగర్ డామ్ క్రెస్లుగేట్ల నిర్మాణానికి ఎగువరాష్ట్రాలు అభ్యంతరం చెప్పడం ఏ విధంగానూ సమర్థనీయం కాదు.

అంతేకాదు కృష్ణా నదీ జలాలను వినియోగించు కొనేందుకు వీలైన భూమి ఆంధ్రలో 60 శాతానికి పైగా వుంది. మైసూరు, మహారాష్ట్ర రెండిటిలో కలసి 40 శాతానికి లోపుగా మాత్రమే వుంది ఆ విధంగా చూసినా మైసూరు మహారాష్ట్రాలు పెడుతున్న అభ్యంతరాలు సహేతుకంగా లేవు.

పదేళ్ళు శ్రమపడి, 160 కోట్ల ఖర్చుతో నిర్మించిన నాగార్జునసాగర్ నిర్మాణం చివరిదశలో వుంది. దీన్ని పూర్తిచేసి, మొదటిదశ అంచనాల ప్రకారం 22 లక్షల ఎకరాలకు నీటి వనరులు చేకూర్చితే దేశ ఆహార కొరతను పరిష్కరించుకునేందుకు ఆస్కారముంది.

విదేశాలనుండి ఆహారదిగుమతులకు ప్రతియేటా రు 100 నుండి 150 కోట్ల వరకు భారత ప్రభుత్వం ఖర్చు చేయవలసి వస్తున్నది. ఈ క్లిష్టపరిస్థితి నుండి బయట పడాలంటే నాగార్జునసాగర్ వంటి ప్రాజెక్టుల నిర్మాణం తక్షణం పూర్తిచేయాలి

యావద్భారత ప్రయోజనాలను గమనించకుండా ప్రాంతీయ దురభిమానాలతో అభ్యంతరాలు పెడుతున్న మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాలవాదనలకు కేంద్రప్రభుత్వంతలవొంచరాదు. తమకాంగ్రెసు పార్టీకిచెందిన మంత్రివర్గాలకే నచ్చచెప్పలేక, జాతీయ ప్రయోజనాలకు నష్టం కలిగించడం తగింపదగ్గ కార్యం కాదు. నాగార్జునసాగర్ ప్రాజెక్టులో భాగమైన క్రెసుగేట్ల నిర్మాణానికి అడ్డుతగలడమంటే సిద్ధాన్నంలో మట్టిపోసిన చందంగా వుంటుందని హెచ్చరించుతున్నాం

పరస్పర విరుద్ధ వైఖరులు

ఉప ప్రధాని శ్రీ మురార్జీదేశాయ్ అమెరికా యాత్రలో యిచ్చిన తమ ప్రసంగాల్లో చైనా ప్రజా రిపబ్లిక్‌తో భారత దేశానికున్న సరిహద్దు తగాదాలను గురించి ప్రస్తావించడంతోపాటు, రెండు చైనా లున్నాయని స్పష్టంగా చెప్పారు.

పశ్చిమదేశాల బిజెటసంనుంచి తిరిగి వచ్చాక, విలేకరుల ప్రశ్నలకు సమాధానమిస్తూ ఫార్మోజా స్వతంత్ర దేశమేగదా! అని అమెరికాలో తమ ప్రసంగాలను మురార్జీ సమర్థించుకున్నారు.

ఐతే తూర్పు యూరోపుదేశాల పర్యటనకు పెడుతున్న ప్రధాని ఇందిరా గాంధీ మురార్జీ వితండవాదనలతో సంతృప్తి చెందలేదు విలేకరుల ప్రశ్నలకు సమాధానమిస్తూ భారత ప్రభుత్వం ఎల్లప్పుడూ ఫార్మోజాను చైనాలో అంతర్భాగమనే గుర్తిస్తున్నదని స్పష్టపరిచింది

భారత ప్రభుత్వంలో ముఖ్య బాధ్యత వహించుతున్న మురార్జీ లాంటివారు-రుణదాతలను మెప్పించడానికైనా - ప్రభుత్వ విధానాలకు విరుద్ధంగా మాట్లాడటం తగింపదగ్గ కాదు. ఇకముందైనా ఇలాంటి చెడు సంప్రదాయం పునరావృతం గాకుండా ప్రభుత్వాధినేతలు చర్య తీసుకుంటారా? లేక బిజెటసమ పంపే తమ ప్రతినిధులకు ఆమాత్రం స్వేచ్ఛ వుండాలని వదలివేస్తారా?

ఈ ప్రశ్నలకు వారిచ్చే సమాధానంపైనే ప్రభుత్వాధినేతల నిజాయితీ ఆధారపడి వుంటుంది లేకపోతే ఏరోటికాడ ఆపాటపాడే దోరణి మాత్రమే వ్యక్త మౌతుంది.

మావో అడుగుజాడలు : మదురై తీర్మానంలో వైరుధ్యాలు

ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమం పట్లు మార్క్సిస్టునాయకుల అవకాశవాదం

శ్రీ మొహిత్ సేన్

అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో యేర్పడిన వివాదాల గురించి తమ ప్రకటన యిదీ అంటూ, ఒక వ్యక్తాన్ని రూపొందించేందుకు భారత మార్క్సిస్టు పార్టీ వారికి నాలుగేళ్ళు పట్టింది. కమ్యూనిస్టు ఉద్యమంనుంచి వేరుపడి, వేరే పార్టీ పెట్టుకుని యిందు మించుగా నాలుగేళ్ళు గడిచాక గానీ వారీపని చేయలేకపోయారు. ఈ వ్యక్తాన్ని తమ పార్టీలో క్రింది కంటా వర్తింపచేసి 1963 ప్రారంభంలో తుదిగా ఆమోదించడం జరుగుతుందని వారు చెబుతున్నారు.

అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమం నూతన పంథా గురించి యిన్నిటికే పది సంవత్సరాలుగా తర్జన భర్జనలు జరిగాయి కాలక్రమేణా నూతన అనుభవాలనుంచి గుణపాఠాలు తీసుకోవాలనే నిజాయితీ గలవారు, అలాంటి పాఠాలు స్వీకరించారు. మార్క్సిస్టు పార్టీవారు కూడా అలాంటివిమైనా చేశారా అనే విషయమూ, ఆ పార్టీలోని ప్రాబల్యం గల నాయకత్వంయొక్క వైఖరులను అర్థం చేసుకొనేందుకూ, వారి మదురై కేంద్ర కమిటి ఆమోదించిన వ్యక్తాన్ని సవివరంగా పరిశీలించడం అవసరం.

మూడు "స్వతంత్ర" పంథా, మేము సోవియట్ కమ్యూనిస్టుపార్టీని, చైనా కమ్యూనిస్టుపార్టీని కూడా విమర్శిస్తాం, మా అంశం మేమే ఆలోచించుకుని 'స్వంత' నిర్ణయాలకు వచ్చాం అని వారు చెప్పుకుంటున్నారు. ఇవి వారి "ఆలీన" వైఖరి.

వారు తమ గురించి చెప్పుకునే విషయాల్లో సబబు యే మేరకు అనే విషయం నిర్ధారణం చేసే ముందు ఒక విషయం స్పష్టం చేసుకోవాలి. అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమాన్ని పరిశీలించుకున్న సమస్యల విషయంలో "స్వతంత్రం"గా, "స్వంత" నిర్ణయాలకురావడం అనేవాటికి అర్థమేమి, వాటికి అర్థం ఏమిటి అనేది తెల్పుకోవాలి.

వివిధ దేశాల కమ్యూనిస్టు ఉద్యమాలను ఒకే అంతర్జాతీయ కమ్యూనిస్టు పార్టీగా నమవుతూ, అంతర్జాతీయ పార్టీ స్థాయిలో క్రమశిక్షణ అనుబంధపుతూ వచ్చినకమ్యూనిస్టు అంతర్జాతీయసంస్థలో జట్టులో కూడా, వివిధ దేశాల కమ్యూనిస్టు పార్టీల స్వతంత్రతాలోచన, సృజనాత్మకమైన యోచన, స్వతంత్ర కార్యాచరణ విస్మరించలేదు.

అంతర్జాతీయ కమ్యూనిస్టు సంస్థను, లెనిన్ నాయకత్వం వహిస్తూవుండిన రోజుల్లో కూడా, వ్రసాన మైన ప్రసంగ విప్లవోద్యమ సమస్యలపై చాలా కోరయి వర్చలు జరుగుతూవుండేవి. బహిరంగంగా భేదాభిప్రాయాలు ప్రకటించుకోవడమూ, మెజారిటీ నిర్ణయాలు తీసుకోవడమూ జరుగుతూండేవి. అంతే కాదు భిన్నాభిప్రాయాల్ని ఏకపక్షంగా అణచివేయాలనే ప్రయత్నం వుండేదికాదు.

సలక్షణమూ, సృజనాత్మకమూ అయిన యీ విధానం 1935 లో జరిగిన కామింటర్న్ 7 వ కాంగ్రెస్‌లో అత్యున్నత శిఖరాగ్రస్థితికి చేరింది. జార్జి డిమిట్రావ్ యీ మహాసభలోనే ఫాసిస్టు వ్యతిరేక ఐక్యసంఘటన గురించిన తమ సుప్రసిద్ధమైన నివేదిక సమర్పించేశారు. వివిధదేశాల కమ్యూనిస్టుఉద్యమా లెదుర్కొంటున్న సమస్యలు వైవిధ్యాన్ని, వివిధ శక్తుల ఇలాబలాలనితీరు గమనించవలసివుంటుందని అయన ఆ నివేదికలో నొక్కి చెప్పాడు.

సుసాంప్రదాయానికి స్వస్తి

లెనిన్ స్థాపించిన యీ సుసాంప్రదాయం, ఆయన తదనంతరం పక్రమార్గాల పట్టింపబడింది. 1943 లో కామింటర్న్ (అంతర్జాతీయ కమ్యూనిస్టు సంస్థ) రద్దు గావింపబడింది. లెనిన్ అనంతరం స్టాలిన్ వ్యక్తి పూజ ప్రబలి దీని అతడు స్వయంగానే ఎదిగబడకుండా పెంపుచేశాడు. కమ్యూనిస్టు ఉద్యమంలో పరివారపు ప్రబలింది

మార్క్సిస్టు విజ్ఞత యావత్తూ స్టాలిన్ ఒక్కడే నిధి అనీ, అదేమను గ్రుడ్డిగా అనుసరించడమే విశ్వ కమ్యూనిస్టు పార్టీల కర్తవ్యం అనుకునే స్థితి దాపరించింది.

ఈ వ్యక్తిపూజ ప్రసంగ కమ్యూనిస్టు ఉద్యమానికి ఎనలేని హాని చేసింది. వివిధ కమ్యూనిస్టు పార్టీల సైద్ధాంతిక సృజనాత్మక కృషి లోపించింది. పరివారం పెచ్చరిల్లింది.

అయితే, యింకను మరోయింపుడు లేకపోలేదు చైనా, ఫ్రాన్స్, ఇటలీ కమ్యూనిస్టుపార్టీలు తమ స్వతంత్ర యోచనలేవో, స్వతంత్ర నిర్ణయాధరణలూ వమలూనేవుండా సృజనాత్మకమైన కృషి కొనసాగించాయి. దిమిత్రావ్, మావో, టోగ్లియాటీ, థోరెజ్ యీ దశలో ప్రసంగ కమ్యూనిస్టు ఉద్యమ అంతర్జాతీయంగా ప్రతిష్ఠ గడించాయి. వివిధదేశాల కూడుకోవడంలో, సృజనాత్మక కృషిని విస్తరించడంలో, వారు మార్క్సిస్టు లెనినిస్టు మౌలిక సిద్ధాంతాలను కట్టుబడి వుంటూ, తమ తమ దేశాల్లో కమ్యూనిస్టు ఉద్యమాల కెదురైన యీతర సమస్యలను మారక పరిష్కారాలు కనుగొనడమూ వాటిని పరిష్కరిస్తూ వచ్చారు.

ఈనాడు మార్క్సిస్టుపార్టీవారు ప్రధాన సిద్ధాంతవేత్త అయిన శ్రీ రణదివేగారే అనాడు అంటే 1944-1950 మధ్యకాలంలో పైన చెప్పిన ప్రసంగ కమ్యూనిస్టు నాయకులందరినీ దుమ్మెత్తిపోశారు. రివిజనిస్టులనీ, "అమరిక కాల్‌స్కీ-ఖుష్టుల"నీ, పెట్టుబడిదారీ వర్గంతో చేతులు కలిపిన వర్గపాపరస్య వాదులనీ తిట్టిపోశారు.

ఏ రానాడు మావోసేటుంగ్‌మీద ప్రత్యేకించి విషం వెళ్ళగక్కాడు. జనరంజక ప్రజాస్వామ్య సంపదలో జాతీయ బూర్జువా వర్గాన్ని కలుపుకు రావాలని సూచీకరించడం "పొరపాటైన పెత్తనా"గా చిత్రించాడు, మావో చైనాలో పెట్టుబడిదారీ వ్యవస్థను నిర్మించ జూస్తున్నాడన్నాడు. భారత కమ్యూనిస్టుపార్టీ మార్క్స్, ఎంగిల్స్, లెనిన్, స్టాలిన్‌లను మరోసారి మరలవర్తి గుర్తించకోవడం ప్రకటించాడు.

స్టాలిన్ వక్రమార్గం పట్టించిన శ్రామికవర్గ అంతర్జాతీయత అనే కమ్యూనిస్టు ఉద్యమ మౌలిక సిద్ధాంతాన్ని పునరుద్ధరించడం సోవియట్ కమ్యూనిస్టుపార్టీ 20 వ మహాసభ సాధించిన అతి ఉత్కృష్ట కార్యం ఈమహాసభ లెనినిస్టు సత్ సాంప్రదాయాన్ని పునరుజ్జీవింపజేసింది.

సోవియట్ కమ్యూనిస్టుపార్టి 20 వ మహాసభ చేసిందల్లా, స్టాలిన్ పూజను త్యజ్ఞ చెప్పింది. అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమం మీద ఒక కొత్త పంథాను రుద్దడమే అన్నట్లు మార్క్సిస్టుపార్టీ వారి వక్రంలోచిత్రిస్తోంది. సామ్రాజ్యవాద వ్యాఖ్యాతల ప్రచారమూ పరిగ్రహించాయి. ఆ మహాసభ స్టాలిన్ విధానాల్ని తీవ్రంగా గర్హించింది. కొత్త వ్యూహీకరణను దీనింది. అన్నిటికంటే మించి, స్టాలిన్ హయాంలో పెంపొందిన నిరంకుశవాదాన్ని, యావత్తు ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమంపై, ఏకవ్యక్తి అధికారాన్ని, ఏకపార్టీ ఆధిపత్యాన్ని తుంచిపెట్టింది.

ఆ మహాసభ అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో వివిధదేశాల కమ్యూనిస్టుపార్టీల స్వయం నిర్ణయాధికారాన్ని, స్వేచ్ఛనూ పునరుద్ధరించింది.

ఈ మహాసభ నిర్ణయాలను దరి కాత్మకమైన వనూ 1960 నాటి 81 కమ్యూనిస్టుపార్టీల ప్రకటన అధిపత్యంచింది. 81 పార్టీల ప్రకటనపైన సంతకం చేసిన పార్టీల్లో చైనా కమ్యూనిస్టుపార్టీ, ఆ నాటి అనుభవరాహిత్య కమ్యూనిస్టుపార్టీ కూడా వున్నవనేది గమనార్హం.

ఈ ప్రకటనను ఆ నాటి మన అనుభవరాహిత్య కమ్యూనిస్టు పార్టీ ఏకగ్రీవంగా ఆమోదించింది.

81 దేశాల పార్టీల మహాసభలో పాల్గొన్న భారత ప్రతినిధి వర్గానికి కీర్తిశేషులు అజయ్‌ఘోష్ నాయకత్వం వహించారు. ఆ మహాసభ తుది ప్రకటన యూనకల్పనలో మన ప్రతినిధివర్గం గణనీయమైన పాత్ర నిర్వర్తించింది.

1956 నుండి మనకు కలుగుతూ వచ్చిన అనుభవాలు, ఎదురవుతూ వచ్చిన సూచనలు సమస్యలు ఆ ప్రకటనను ధృవీకరిస్తూ వచ్చాయి. మనం కటువైన, క్రమంగుణపడినవనేక యథార్థాలను ఎదుర్కొనవలసి వచ్చింది. అయినా మన పార్టీ అనాడు నీ సూత్రీకరణకి లోనై, సిద్ధాంతాన్ని వదులుకోవడానికి తిరస్కరించింది. 1961 నాటి మన పార్టీ ప్రోగ్రామను మనం నిర్మించిన గ్రంథంగా పట్టుకు కూర్చున్నాం. అంతర్జాతీయ "ఆమోదం" పొందిన ఆ పత్రంలోని సూత్రీకరణను అనుల్లంఘనీయ మన్నట్లు వ్యవహరించాం.

1958 లో పాలఘాట్ కాంగ్రెస్ తర్వాత మొదట 1961 లో విజయవాడ కాంగ్రెస్ వరకు భారతదేశ వాస్తవిక పరిస్థితులను అవగాహన చేసుకోడానికి, భారత కమ్యూనిస్టు పార్టీ కార్యక్రమాన్ని రూపొందించడానికి తపించి కూడా అర్థంచేసుకోడానికి జరిగిన ప్రయత్నాలన్నింటినీ నేను మార్క్సిస్టుపార్టీ అధిక సంఖ్యాక నాయకత్వం అతీవ్రంగా వ్రతిరుటించుకూ వచ్చింది. ఈ నాయకత్వం సోవియట్ కమ్యూనిస్టుపార్టీ 20 వ మహాసభ నిర్ణయాలను ఖండించడం కూడా జరిగింది.

1951 లో మరొక కొత్త అంశం ముందుకు వచ్చింది. 1953 లో జరిగిన చైనాపార్టీ మహాసభ నిర్ణయాలను త్రోసిపుచ్చి చైనాపార్టీ నాయకత్వం దేశీయరంగంలో దుందుడుకు తనం. అంతర్జాతీయ రంగంలో జాతీయ దురహంకార విధానం అవలంబించుకుంటూంది.

ఈ మారిన విధానంయొక్క దాపణపరిణామాలను ముఖ్యంగా 1962 అక్టోబరులో చైనా దూరాక్రమణతో

(మిగతా 4 వ పేజీలో)

దేశాభివృద్ధిలో శాస్త్రజ్ఞుల పాత్ర

శ్రీ డి. ఆర్. గాడ్గిల్ విమర్శ

న్యూఢిల్లీ, అక్టోబరు 6

శాస్త్రీయ పరిశోధనకూ, దేశ అభివృద్ధి పథకాలకూ సన్నిహిత సంబంధం వుండాలని ప్రణాళికాసంఘం ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ డి. ఆర్. గాడ్గిల్ ఈ రోజు కోరారు.

జాతీయ శాస్త్ర విజ్ఞాన పరిషత్, భారత వ్యవసాయ పరిశోధక కౌన్సిల్ ఉమ్మడిగా ఏర్పాటుచేసిన 'శాస్త్రమూ, భారత ఆహార సమస్య' అన్న గోష్ఠిలో ప్రసంగిస్తూ ఆయన పైవిధంగా అన్నారు.

భారత శాస్త్రవేత్తలు తమ చుట్టుపున్న సమస్యలను గురించి ఆలోచిస్తున్నట్లు లేదు అని కూడా ఆయన అన్నారు.

భారత ప్రణాళిక బృహత్తర అభివృద్ధికి శాస్త్రజ్ఞులు చాలా ప్రధానమైనపాత్ర వహించవలసివుంటుందనీ, ఎకరానికి చేయగలతగ్గ తిని గణనీయంగా పెంచటం శాస్త్రజ్ఞులకు సాధ్యమేననీ, శాస్త్రజ్ఞుల కార్యకలాపాలను పరిపాలనా విధానాలు గణనీయంగా దెబ్బ తీస్తున్నాయన్న అభిప్రాయంలో సత్యం లేకపోలేదనీ ఆయన అన్నారు.

సంఘ వ్యతిరేక శక్తులపై దేశరక్షణ చట్టం ఉపయోగించడానికి తమపార్టీ వ్యతిరేకంకాదని అన్నారు.

కేంద్రానికి పంజాబ్ ప్రభుత్వ అభ్యర్థన

ధాన్య సేకరణ ధరలను త్వరగా ప్రకటించమని

చండీగఢ్, అక్టోబరు 6

ధాన్యసేకరణ పథకం క్రింద సేకరించవలసిన ధాన్యం, బియ్యం ధరలను త్వరలో ప్రకటించవలసిందిగా పంజాబ్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది.

ఈసారి ధాన్యం, బియ్యం కొనుగోలు చేసేందుకు మార్కెట్‌లో ప్రవేశించ వలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం భారత ఆహార కార్పొరేషన్‌ను కోరింది. దీని వలితంగా ఇంకా పరమ ధాన్య సేకరణ ధరలను ప్రకటించక పోవడాన్ని అనేకమంది రైతులు వ్యాపారులు రైతులను తక్కువ ధరలకు దోచేందుకు అవకాశం వుందనని వివరించింది.

దొంగవర్తకులపట్లు కేరళ ప్రభుత్వ మెతకదనం

మార్క్సిస్టు నాయకుడు శ్రీ గోపాలన్ అసంతృప్తి

కాలికట్, అక్టోబరు 7

కేరళలోని దొంగ వర్తకులను, దొంగ విల్వదార్లను అందర్నీ దేశరక్షణ చట్టం క్రింద అరెస్టు చెయ్యాలని తాను కోరాడనీ, కాని కొద్దిమంది చిన్నవ్యాపారుల్ని మాత్రమే అరెస్టు చేశారనీ, అందుచేత తమ పార్టీ పూర్తిగా సంతృప్తి చెందలేదనీ మార్క్సిస్టు కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ నేడిక్కడ వ్రతికా గోష్ఠిలో చెప్పాడు.

దొంగ విల్వదార్లపై చర్య తీసుకోడానికి ముందు ప్రభుత్వం కొన్ని సాధారణ విధులను నిర్వర్తించాల్సి వుందని కూడా ఆయన అన్నాడు.

సంఘ వ్యతిరేక శక్తులపై దేశరక్షణ చట్టం ఉపయోగించడానికి తమపార్టీ వ్యతిరేకంకాదని అన్నాడు.

తిరుచ్చి వద్ద పిడుగు పాటుకు ఇరుమరి మృతి

తిరుచ్చి, అక్టోబరు 7

తిరుచ్చికి 10 మైళ్ళదూరంలో ఎనిమిదిన్నర గ్రామస్థులు ఇరవుకు గత గురువారంనాడు పిడుగుపాటుకు గురై దుర్మరణం పాలయ్యారు. వారి వయసు 25 నుండి 22 సంవత్సరాల మధ్యనుగలవారు.

వారు గ్రామంలోని పొలాలనుండి వచ్చి చెట్టుకింద తలదాచుకున్నారు. సంఘటన జరిగింది.

సింహళం మాస్టు తీరంలో తుప్పు త్రింకోమలి రేవును సింహళ ప్రభుత్వం జాతీయం చేసింది.

నాజర్ పదవీత్యాగం పశ్చిమాసియా సమస్యకు పరిష్కార మార్గమట

ట్యునీషియా అధ్యక్షునికి సరికొత్త చిట్కా

పారిస్, అక్టోబరు 7

పశ్చిమాసియా సమస్య పరిష్కరించబడేందుకు సహాయంచేసే దృష్టాన్ని రంజింపజేసే అధ్యక్షులు నాజర్ తన పదవిని వదలివేయాలని ట్యునీషియా అధ్యక్షుడు ఒక వ్యక్తికా విలేకరి కిచ్చిన ఇంటర్వ్యూలో చెప్పాడు.

ట్యునీషియా అధ్యక్షుడు హబీబ్ బోర్గిబా ఇంటర్వ్యూ పరిశీలనకు పారిస్ వ్యతిరేక విలేకరులు ప్రచురించింది.

'నాజర్ హోదాలని నేను కోరటంలేదు ఆయన చేయగల్గినదంతా చేశాడు కాన్నిసందర్భాలలో ఆయన తనదేశానికి చాలా చేశాడ'ని ట్యునీషియా అధ్యక్షుడు ఒక ఇంటర్వ్యూలో చెప్పాడు.

నాజర్‌పై అరబ్బులందరికీ గౌరవం, వ్యక్తిగతంగా పశ్చిమాసియా సమస్యా పరిష్కారానికి అవకాశాల్ని వెతుకుతూ నాజర్ తనపదవిని వదలుకుంటే అవకాశ ఆవకాశి, ఉత్కృష్టమైన కూడా అనిపించిది అనిఆయన అన్నారు.

నాజర్ పదవీ త్యాగం, సమస్యలపరిష్కారానికి అత్యంత ప్రయోజనకరమైనదని అని ఆయన చెప్తున్నారు.

20 'విశాలాంధ్ర' ప్రతులు పెంచాలని నందిగామ శాఖ మహాసభ నిర్ణయం

నందిగామ, అక్టోబరు 8

భారత కమ్యూనిస్టుపార్టీ నందిగామ పట్టణ శాఖ మహాసభ అక్టోబర్ 25 వ తేదీ రాత్రి 6 గంటలకు నందిగామ తాలూకా పార్టీ ఆఫీసులో జరిగినది, మహాసభకు శ్రీ విశ్వనాథం గారు అధ్యక్షత వహించారు. మహాసభకు జిల్లా కమ్యూనిస్టుపార్టీ నాయకులు కొల్లి నాగేశ్వరరావుగారు తాలూకా కార్యదర్శి శ్రీ ఇనుగంటి కాశేశ్వరరావుగారు హాజరయినారు.

ఈ మహాసభలో నందిగామ పట్టణంలో కమ్యూనిస్టుపార్టి అభివృద్ధి చేసేందుకు అవసరమయిన విషయాలపై చర్చ జరిపి వెంటనే రిక్షా వర్కర్స్ యూనియన్ నిర్మాణము చేయవలయునని, వ్యవసాయ కార్మిక సంఘ నిర్మాణమును కృషి చేయవలయునని తద్వారా పార్టీని పటిష్టపరిచి చేయవలయునని నిర్ణయించారు. సమావేశము జరుగబోయే వ్యవసాయ కూలివారు కార్యక్రమములో యిప్పటివ్యవసాయకార్మిక కార్యకర్తలను హైదరాబాదు పంపవలయునని వ్యవసాయ కార్మిక సమస్యలపై 500 సంతకాలు సేకరించవలయునని నిర్ణయించబడినది.

టౌనులో 20 విశాలాంధ్ర పత్రికలను పెంచవలయునని నిర్ణయించబడినది.

టౌను కాకా కార్యదర్శిగా షేక్ మౌలీ ఎన్నుకొనుట జరిగినది.

ఆంధ్ర నిశ్శబ్దాలను అనుబంధ కళాశాలలో మాడీఫైడ్ రెగ్యులేషన్స్ విధానం కొరుకూ జరిగి సమ్మె ఉద్యమాన్ని బలపరుస్తూ తీర్మానించబడినది.

అధిక ధరలను రద్దు చేయవలయునని, చౌక డిపోల ద్వారా బియ్యాన్ని నిత్యావసర సరకులను ధరలను ప్రజలకు అందేటట్లు చేయవలయునని తీర్మానించబడినది.

పాకిస్తాన్ యాత్రికుల బృందం భారతదేశ ప్రవేశం

పెరోజ్‌పూర్, అక్టోబరు 7

12 మంది వ్యక్తులతో కూడిన పాకిస్తాన్ యాత్రికుల బృందం ఒకటి ఎమ్మార్ అనే ఆయన నాయకత్వంలో, అట్టారీలో జరిగిన సత్భావ చేపడ్డీ పక్కి ఉత్సవాలలో పాల్గొనడానికి హుసైనీవాలా కనుమద్వారా భారతదేశంలో ప్రవేశించింది.

ఫోర్డు కార్మిక సమ్మె 2వనెల కొనసాగింపు

డెట్రాయిట్, అక్టోబరు 7

అమెరికాలోని ఫోర్డుమోటారు కంపెనీలో జరుగుతున్న 1 60 000 మంది పనివారి సమ్మె నేడు నెలవాటి రెండవ నెలలో ప్రవేశించింది.

అమెరికాలో ఉత్పత్తి అయ్యే కార్లలో 30 శాతం కార్లను యీ కంపెనీ ఉత్పత్తి చేస్తుంది. సమ్మె పరిష్కారం అయ్యే సూచనలు యింతవరకు కానరావడంలేదు.

ఐక్య మోటారు కార్మిక సంఘం. ఫోర్డు కంపెనీ సమ్మె చేస్తున్న ప్యాకర్లీలను తిరిగి తెరవాలని ప్రయత్నిస్తున్నాడు. కాని యిప్పుడు మరొక కంపెనీ అమెరికన్ మోటారు కార్పొరేషన్‌కి విడిభాగాలు సప్లయి చేస్తున్నది

ఫోర్డుకంపెనీ వద్దనుండి అమెరికన్ మోటారుకంపెనీ మామూలుగానైనప్పటికి సప్లయిలేకపోతే ఈనెలాఖరికి తన ఉత్పత్తిని నిలిపివేయవలసివుంటుందనికూడా ఆకంపెనీ తెలియజేసింది.

పశ్చిమ బెంగాల్ విద్యుత్ పని వారి సమ్మె విరమణ

కలకత్తా, అక్టోబరు 7

పశ్చిమబెంగాల్‌లో రాష్ట్రవ్యాపితంగా 4 రోజుల నుండి సమ్మె చేస్తున్న విద్యుత్ శక్తి బోర్డు పని వారు ఈ రాత్రి సమ్మె విరమించినట్లు ప్రకటించారు

ఈ సమ్మె విరమణను ప్రకటించిన కార్మికసంఘం, బోర్డు తమ కోర్కెల నన్నిటినీ ఆమోదించకపోయినా, కొన్నిటిని ఆమోదించిందని ప్రకటించింది.

కార్మికులు వ్యక్తపరిచిన సమ్మె విరమించుమని హామీని వెలిబుచ్చుతూ రాష్ట్ర పారిశ్రామిక మంత్రి శ్రీ సుశీల్‌ధారా, బోర్డు అధ్యక్షుడు శ్రీ ఎస్. దత్ ముఖ్యమంత్రులు ఒక ప్రకటన చేశారు. ఐతే కార్మికుల మధ్యలో చిచ్చు తాము ఆమోదించలేదని తెలియచేశారు. ఐతే సమ్మె ప్రారంభం కావటానికి ముందు బోర్డు ప్రకటించిన కొన్ని రాయితీలను మాత్రం అమలుజరపుతామని తెలియజేశారు.

ఐతే రాష్ట్రంలో పలుచోట్ల పనివారు తీసలను తెంపివేయటంవలన పలుప్రాంతాలకూ, ఎత్తడాలకూ విద్యుత్ శక్తి సరఫరా జరుగనివార్తలు వస్తూనే వున్నాయి.

వచ్చే దీపావళికి ప్రజలకు విద్యుత్ శక్తి సరఫరా సరిగా జరిగేలా చూడాలని పనివారికి మంత్రి, అధ్యక్షులు విజ్ఞప్తి చేశారు.

కపిలేశ్వరపురం కమ్యూనిస్టుమహాసభ

ఉయ్యూరు, అక్టోబరు 6

అక్టోబరు రెండవ తేదీన కృష్ణా జిల్లా గన్నవరం తాలూకా కపిలేశ్వరపురం గ్రామ కమ్యూనిస్టు పార్టీ మహాసభ జరిగింది. సమావేశానికి తాలూకా కమ్యూనిస్టు సమితి సభ్యులు శ్రీ తాతినేని ప్రకాశరావుగారు అధ్యక్షత వహించారు. ఈ గ్రామంలో 1960 వ సంవత్సరంలో 16 మందితో గ్రామశాఖ ఏర్పాటు అయింది. 1964 సంవత్సరంకు 44 మంది సభ్యులుగా అభివృద్ధి చెందింది. ఈ నాడు 55 మంది పార్టీ సభ్యులుగా చేరారు. ఈ సభ్యులలో వ్యవసాయకార్మిక వర్గానికి చెందినవారు 80 శాతం వున్నారు.

సమావేశంలో తొలుత తాలూకా కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ పి. కృష్ణమూర్తి గారు పార్టీ సభ్యుల విధుల గురించి మాట్లాడారు, జిల్లా కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ జె. యస్. ఆర్. ఆంజనేయశాస్త్రిగారు కమ్యూనిస్టుపార్టీ పాలసీ గురించిమాట్లాడారు. ఈ క్రింది వారితో గ్రామ కమ్యూనిస్టు కమిటీ ఏర్పరిచారు.

(1) శ్రీ శిశనగపాటిపీరాబారిగారు కార్యదర్శి. (2) శ్రీ తాతినేని ప్రకాశరావు. (3) శ్రీ వెన్నెపల్లి సముద్రయ్య. (4) శ్రీ పెనుమర్తి యేసుదాసు. (5) శ్రీ నక్షి సత్యయ్య. (6) శ్రీ అనిలేటి అంజయ్య. (7) శ్రీ మూకరాజు వేణుగోపాలరాజు. (8) శ్రీ కాకర్ల నాగేశ్వరరావు (9) శ్రీ కాకి దర్శయ్య.

దీనిలోపల జరగు వ్యవసాయ కూలీ దండు కార్యక్రమం జయప్రదం చేయాలని విశాలాంధ్ర ఏజన్సీ కాపీలకు ప్రచారం చేయాలని కార్యక్రమం తీసుకోబడింది.

మావో త్రిదశ పథకం సోవియట్ పాత్రికేయుని వెల్లడి

మాస్కో, అక్టోబరు 7

భారతదేశం సోవియట్ యూనియన్‌లో కొంత ప్రాంతంతోనే అని బా మొత్తాన్ని హిట్లర్ రాజ్యంగా (రీచ్) తయారుచేయాలని చైనా కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు మావో ప్రయత్నించుకున్నారని ప్రముఖ సోవియట్ పాత్రికేయుడొకడు వ్రాశారు.

త

మోడిఫైడ్ రెగ్యులేషన్స్‌కు అనమ్మతిగా పోరాటం :

విశ్వ విద్యాలయం అనుబంధ కళాశాలలన్నింటికి సమ్మె వ్యాప్తి

శాంతియుతంగా సమ్మె సాగుతున్నదని అధికార ప్రకటన

హైదరాబాద్, అక్టోబరు 7

మోడిఫైడ్ రెగ్యులేషన్స్‌కు అనమ్మతిగా రెండు రోజుల క్రితం కొద్ది కళాశాలలలో ప్రారంభమయిన విద్యార్థుల సమ్మె ఆంధ్ర విశ్వ విద్యాలయం అనుబంధ కళాశాలలన్నింటికీ ఈరోజు వ్యాపించిందని హైదరాబాద్‌కు అందిన అధికార వార్తలబట్టి తెలుస్తోంది.

సమ్మె శాంతియుతంగా జరుగుతున్నదని అధికార ప్రకటన తెలిపింది.

ఏ లూరు లో

ఏలూరులో ఈ రోజు బూటా సర్. సి. ఆర్. ఆర్ కళాశాల విద్యార్థులు ప్రశాంతంగా సమ్మెకొనసాగించారు. రేపటినుంచి 13 వ తేదీవరకు కళాశాలను మూసివేస్తూ ప్రిన్సిపాల్ ఈ రోజు సాయంత్రం ప్రకటించారు.

డిగ్రీ కాస్ మొదటి సంవత్సరం విద్యార్థి శ్రీ డేవిడ్‌రాజు ఈరోజు నిరాహారదీక్ష ప్రారంభించారు. మొన్న ప్రారంభించిన 4 గురు విద్యార్థులు 48 గంటల అనంతరం తమ దీక్ష విరమించారు.

అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ సంఘీభావం

ప్రధానకార్యదర్శి ప్రకటన

హైదరాబాద్, అక్టోబరు 6

మోడిఫైడ్ రెగ్యులేషన్స్‌ను రద్దుచేయాలని డిమాండుచేస్తూ సమ్మె జరుపుతున్న యూనివర్సిటీ అనుబంధ కళాశాలల విద్యార్థుల ఆందోళనను బలపరుస్తూ, పోలీసు జులుంను ఖండిస్తూ, అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ యస్. సుధాకరరెడ్డి ఈ దిగువ ప్రకటన చేశారు:

మోడిఫైడ్ న్యూ రెగ్యులేషన్స్‌ను ఉపసంహరించుకోవాలని డిమాండు చేస్తూ, ఆంధ్ర యూనివర్సిటీ కళాశాల విద్యార్థులు అక్టోబరు 5 నుండి సమ్మెను కొనసాగిస్తున్నారు. ఈనూతన రెగ్యులేషన్స్ ప్రకారం డిగ్రీ తరగతులలో ప్రతిసంవత్సరాంతంలోను పరీక్షలు జరిగే ప్రస్తుత విధానానికి బదులుగా, 2.3 సంవత్సరాల చివరిలో యూనివర్సిటీ పరీక్షలు జరుగుతాయి.

ఈ మోడిఫైడ్ న్యూరెగ్యులేషన్స్ విద్యార్థులపై భారాన్ని పెంచుతాయి. ఈ సంవత్సరం ప్రారంభంనుండి విద్యార్థులు శాంతియుతంగా ఆందోళన చేస్తున్నారు. మోడిఫైడ్ న్యూరెగ్యులేషన్లను ఉపసంహరించుకోవాలని అభ్యర్థించేందుకు రెండు ప్రతినిధివర్గాలు వైస్.ఛాన్సలర్‌ను కలుస్తున్నాయి. అయితే అధికారుల పక్షంనుండి ఎటువంటి సత్వరమైన ప్రతిచర్య జరుగలేదు.

విద్యార్థులు మరో మార్గంలేక సమ్మెకు దిగారు. శాంతి భద్రతల పరిరక్షణ పేరుతో సమ్మెను విచ్ఛిన్నం చేయాలన్నదురుద్దేశంతో పోలీసులు తలపడుతున్నారు అని ఆయన యీ ప్రకటనలో తెలిపారు.

నిన్నటి రోజున గుంటూరు శ్రీల కళాశాలవద్ద, విజయవాడ ప్రభుత్వ కళాశాలవద్ద పోలీసులు జరిపిన అత్యాచారాలను ఆయన ఖండించారు.

విద్యార్థుల న్యాయసమ్మతమైన కోర్కెలను ఆమోదించవలసిందిగా ఆంధ్ర విశ్వ విద్యాలయ వైస్ ఛాన్సలర్‌నూ, యీ వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించేందుకు తోడ్పడ కల్పించుకోవలసిందిగా విద్యా మంత్రిని ఆయన కోరారు.

రాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ అభినందన

విజయవాడ, అక్టోబరు 7

తమ న్యాయమైన కోర్కెల సాధనకు శాంతియుతంగా ఆందోళన చేస్తున్న ఆంధ్ర విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాల విద్యార్థులను అభినందించుకూ ప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ వర్మ నేడొక ప్రకటన చేశారు. ఆయన ప్రకటన యిలా వుంది.

"కళాశాల యూనియన కార్యాచరణ సమితి పిలుపునందుకుని అక్టోబరు 5 నుండి మూడురోజులుగా తమ న్యాయసమ్మతమైన కోర్కెలసాధనకై పోరాడుతున్న అనేక వేల మంది విద్యార్థులను ఆంధ్రప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్ అభినందిస్తుంది. ఇన్ని వేల మంది జరుపుతున్న ఈ పోరాటాన్ని పరిష్కరించుమనేందుకు పూనుకోకపోగా, అనేక చోట్ల విద్యార్థినీ, విద్యార్థులపై పోలీసు దమనకాండ,అమానుషకృత్యాలకు ప్రభుత్వం దిగడం గర్హనీయం. మూడురోజులుగా సమ్మె సాగిస్తూ అసంతృప్తులై యున్న విద్యార్థులపై ఇంకా దమనకాండ కొనసాగితే జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వుంటుంది.

విద్యార్థులంతా ఇదే పట్టుదలతో కోర్కెల సవలం అయ్యేవరకూ పోరాడాలని విజ్ఞప్తి చేస్తున్నారు."

అసహజమైన ఇంగ్లీషు ప్రాధాన్యత

కేంద్ర విద్యామంత్రి విమర్శ

వర్లల్ విద్యానగర్, అక్టోబరు 7

"ప్రస్తుతం పరిపాలనా రంగంలోనూ, విద్యారంగంలోనూ ఇంగ్లీషుభాష కున్న అసహజ ప్రాధాన్యతపోవాలి" అని కేంద్ర విద్యామంత్రి డాక్టర్ త్రిగుణసేన్ నేడు ప్రకటించారు.

ఇంగ్లీషుయొక్క అసహజ పాత్రను అదృశ్యం చేయటం సుసాధ్యమైనవిషయమే అనేక చిక్కులను అధిగమించవలసివుంది. అనేకసమస్యలు పరిష్కరించవలసి వుందని తనకు తెలుసునని ఆయన చెప్పారు.

ప్రాథమికంగా తప్పకుండ నిర్ణయాలు తీసుకున్న పక్షంలో దేశం ఇంకా ఎక్కువ చిక్కులలోకి నెట్టబడుతుందని ఆయన హెచ్చరించారు.

దరోదర్ విద్యామండల్ నెలకొల్పిన ఇంగ్లీషు సంస్థ భవనానికి ప్రారంభోత్సవం చేస్తూ త్రిగుణసేన్ పై విధంగా చెప్పారు.

ఆ ప్రాంతంలో శిక్షణ పొందిన ఉపాధ్యాయుల కొరతను తీర్చేందుకు ఉపాధ్యాయులకు ఇంగ్లీషులో శిక్షణనిచ్చే ఉద్దేశ్యంతో ఈ సంస్థ నెలకొల్పబడింది.

పరిపాలనా అవసరాలకు ఇంగ్లీషుకు మారుగా ప్రాంతీయ భాషలను ఉపయోగించే కార్యక్రమం చురుకుగా సాగుతున్నదని విద్యామంత్రి చెప్పారు. మరో 5, 10 సంవత్సరాలలో ఈ ధ్యేయం దేశంలోని అన్నిభాగాలలోనూ సాధించబడినా కాని ఆశ్చర్యపడనని చెప్పారు.

అయితే కేంద్రంలో పరిపాలనా భాష సమస్య ప్రస్తుతం క్లిష్టంగా వున్నది. ఈ సమస్యపై దేశం విచ్ఛిన్నమవుతుందని అనేకమంది ప్రజలు భయపడుతున్నారు. "విచ్ఛిన్నం చేసేందుకు కొందరు సిద్ధపడుతున్నారు" అని అన్నాడు.

హిందీయేతర ప్రాంతాల పూర్తి ఏకీభావంతోనే ఈమార్పు తీసుకొనిరాబడుతుందని ఈ విషయంలో దేశభక్తులైన భారతీయులు సహనం ప్రదర్శించవలసిందిగా శ్రీ సేన్ విజ్ఞప్తి చేశారు.

అన్నిస్థాయిలోను, అన్నిరంగాలలోనూ బోధనా భాషగావున్న ఇంగ్లీషు ప్రతిపత్తి గురించి చెబుతూ, ఈ సమస్యను సమ్మదిగా పరిష్కరించాలని. మాధ్యమిక స్థాయిలో బోధనాభాష స్థానంనుండి ఇంగ్లీషును తొలగించేటట్లు చేసేందుకు చాలకాలం నుండి విజయవంతమైన ప్రయత్నం జరిగిందన్నారు.

క్రమేణా,కృతనిశ్చయంతో ఈసంస్కరణను సాధించాలి. అయితే బలవంతపు చోటాటం విశ్వవిద్యాలయస్థాయికి మారిందన్నారు.

డిప్యూటి హోం మంత్రి విజ్ఞప్తి

కోయంబత్తూరు, అక్టోబరు 7

హిందీయేతర భాషా ప్రజలు కోరినంతకాలం దేశంలో సహాయకభాషగా ఇంగ్లీషును కొనసాగిస్తూ అధికార భాష చట్టాన్ని సవరించే ప్రతిపాదనకు హిందీ భాషా వాదులు తమ వ్యతిరేకతను విరమించుకోవలసిందిగా కేంద్ర డిప్యూటీ హోం మంత్రి శ్రీ కె. ఎస్. రామస్వామి నేడు విజ్ఞప్తి చేశారు.

కోయంబత్తూరు బార్ అసోసియేషన్‌లో ప్రసంగిస్తూ ఆయన ఈ విజ్ఞప్తి చేశారు.

స్టాంప్ డ్యూటి హెచ్చింపు బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం

హైదరాబాద్, అక్టోబరు 7

ఆంధ్రప్రదేశ్ స్టాంపుడ్యూటీల హెచ్చింపు బిల్లుకు రాష్ట్రపతి ఆమోదముద్ర వేశారు.

ఖమ్మం ఛైర్మన్‌గా శ్రీ లక్ష్మీనరసయ్య తిరిగి ఎన్నిక

ఖమ్మం, అక్టోబరు 7

ఖమ్మం మున్సిపల్ కౌన్సిల్ చైర్మన్‌గా మార్క్సిస్టుపార్టీ అభ్యర్థి శ్రీ చిర్రావూరి లక్ష్మీనరసయ్య తిరిగి ఎన్నికయ్యారు.

ఆయనతో పోటీచేసిన కాంగ్రెసు అభ్యర్థి శ్రీ కొరారి అప్పారావు 4 ఓట్ల తేడాతో ఓడిపోయారు.

వరంగల్ చైర్మన్‌గా శ్రీ ఉమ్మారెడ్డి

వరంగల్, అక్టోబరు 7

వరంగల్‌మున్సిపల్ చైర్మన్‌గా కాంగ్రెస్ వాది శ్రీ ఏ. ఉమ్మారెడ్డి మరో కాంగ్రెస్ వాది శ్రీ ఎ. బుచ్చయ్యను ఒక్కఓటు తేడాతో ఓడించి గెలుపొందారు.

38 స్థానాలున్న మున్సిపాలిటీలో 34 స్థానాల్లో కాంగ్రెస్‌వాదులు గెలుపొందారు.

కౌన్సిలర్లంతా ఓటింగ్‌లో పాల్గొన్నారు. ఒక ఓటు మురిగిపోయింది.

హిందూస్థాన్ షిప్ యార్డ్ సమ్మె కొనసాగింపు

మేనేజిమెంటు బెదరింపు

విశాఖపట్నం, అక్టోబరు 7

34 రోజుల క్రితం ప్రారంభమయిన హిందూస్థాన్ షిప్‌యార్డు సిబ్బంది సమ్మె జయప్రదంగా కొనసాగుతున్నది.

వివాదం త్వరలో పరిష్కారం అయ్యే సూచన లేవనకనిపించటంలేదు.

కొన్ని శాఖలలోని సిబ్బందికి 48 గంటలలో పనిలో చేరకపోతే తర్వాత తీసివేయటమని నోటీసులు యివ్వటానికి మేనేజిమెంటు నిర్ణయించిందని. మెనేజింగ్ డైరక్టర్ చెప్పారు.

సిడ్నీలో సంజీవరెడ్డి

సిడ్నీ, అక్టోబరు 7

1968 జనవరిలో ప్రధాని ఇందిరాగాంధీ ఆస్ట్రేలియాపర్యటించనున్నారు. వియత్నాం సమస్యపై ఆస్ట్రేలియా ప్రధాని హెరాల్డ్ హోల్ట్‌తో ఆమె చర్చించగలరని భావించబడుతున్నదని పార్లమెంటు స్పీకరు శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు సిడ్నీ విమానాశ్రయంలో చెప్పారు.

ఆస్ట్రేలియాలో పార్లమెంటరీ ప్రతినిధివర్గానికి నాయకత్వం వహించారు. ఈ ప్రతినిధివర్గం స్వదేశానికి బయలుదేరేముందు విమానాశ్రయంలో మాట్లాడుతూ ఆయన పై విషయాన్ని చెప్పారు.

మలేషియాతో రష్యా దౌత్య సంబంధాలు

కౌలాలంపూర్, అక్టోబర్ 7

మలేషియా, సోవియట్ యూనియన్‌ల మధ్య దౌత్య సంబంధాల స్థాపనకు సంబంధించిన ఒప్పందంపై ప్రధానమంత్రి టంకూ అబ్దుల్ రహమాన్ నేడిక్కడ సంతకం చేశారు.

కౌలాలంపూర్‌లో వెంటనే సోవియట్ రాయబార కార్యాలయం తెరవబడుతుందనిఇక్కడ విదేశాంగశాఖ ప్రతినిధి ప్రకటించారు.

సోవియట్‌కు రష్యాను అమ్మాలని మలేషియా కోరుతున్నది.

అనేక సోషలిస్టు దేశాలు త్వరలోనే మలేషియాతో దౌత్య సంబంధాలు నెలకొల్పుకొనబోతున్నవి.

సింహళం రూపు తీరంలో వున్న 'త్రింకోమలీ' రేవును సింహళ ప్రభుత్వం ఖాలీయం చేసింది.

శ్రీనగర్‌లో పోలీసు కాల్పులు

ఒక వ్యక్తి మృతి

శ్రీనగర్, అక్టోబరు 7

స్థానిక న్యూడియంలో రెండు ఫుట్‌బాల్ టీముల అనుకూలుర మధ్య కొట్లాట జరిగిన పరిణామంగా పోలీసులు కాల్పులు జరిపారు. ఒకవ్యక్తి మరణించాడు. ఇంకా అనేకమంది గాయపడ్డారు.

ఉభయ పక్షాలవారు రాళ్లుకూడా విసురుకున్నారు.

తన ప్రక్కనవున్న మరో కానిస్టేబుల్ తిప్పి కర్రతోటు తగలకంతో భీతి చెందిన కానిస్టేబుల్ ఒకరు కొంత దూరానికు వెళ్ళి కాల్పులు జరిపారని అధికార ప్రతినిధి చెప్పారు.

కాల్పుల పరిణామంగా ముగ్గురు గాయపడ్డారని చెప్పారు

మిశ్రమప్రభుత్వాలలో చేరేందుకు నిరాకరణ!

కాంగ్రెస్ సోషలిస్టుఫోరం డిమాండ్

న్యూఢిల్లీ, అక్టోబరు 7

రాష్ట్రాలలో మిశ్రమప్రభుత్వాలను కాంగ్రెస్‌పార్టీ బలపరచడానికి, వాటిలో పాల్గొనడానికి నిర్దిష్టమైన సూత్రాలను విధానాలను, మార్గాన్ని నిశ్చయించాలని రామన్న ఎ. బి. సి సి. సమావేశంలో కాంగ్రెస్ సోషలిస్టు ఫోరం డిమాండ్ చేయనున్నది. వచ్చే ఎ.ఐ.సి.సి. సమావేశం జబల్‌పూర్‌లో జరుగనున్నది.

ఈ విషయమై సూత్రాలను, విధానాన్ని రూపొందించేందుకు ఒక కమిటీని నియమించాలని అనధికార తీర్మానం ద్వారా ఫోరం కోరనున్నది.

ఫోరం కన్వీనర్ శ్రీ యస్. యన్. మిశ్రా నేడిక్కడ ఈ విషయాన్ని చెప్పారు.

పశ్చిమ బెంగాల్‌రాష్ట్రపతిపాలన అనమావేశంలో లేవనెత్తబడుతుందన్నారు. సర్ఫరి జరామాలు జరుగుతున్న పరిస్థితిని తప్పుతోవన పట్టించిన మనద అది అని ఆయన అన్నారు.

మంత్రివర్గానికి అత్యధిక అధికారాలు వున్న ప్రస్తుత విధానం స్థానే అధ్యక్షుని తరహా ప్రభుత్వాన్ని ఏర్పరచే విషయాన్ని కాంగ్రెస్‌పార్టీ త్వరగా పరిశీలించాలని ఫోరం సూచించనున్నదని ఆయన చెప్పారు.

గత సార్వత్రిక ఎన్నికల అనంతరం దేశాన్ని ఎదుర్కొంటున్న తీవ్రమైన సవాల్‌లను ఎదుర్కొనేందుకు అధ్యక్షుని ప్రభుత్వ విధానం సహాయకారి కాగలదని ఫోరం భావిస్తున్నది.

20 సంవత్సరాల యువతితో సహా ఇద్దరు ఇరాన్ జాతీయులను పోర్టు కరాచీ నోట్లను వంచుతున్నందుకు ఫిరోజ్‌పూర్‌లో పోలీసులు అరెస్టు చేశారు.

స్టాంపుడ్యూటీ పెంపేకాక ప్రజలపై పెనాల్టీ విధింపు

ప్రభుత్వ అక్రమ ఉత్తర్వుపై గుంటూరు జిల్లా రైతుసంఘాధ్యక్షుని ఖండన

గుంటూరు, అక్టోబరు 8

స్టాంపు డ్యూటి హెచ్చింపుతోపాటు ప్రజలపై అక్రమ పెనాల్టీలు విధించే ప్రభుత్వ దివాళాకోరు ఉత్తర్వును ఖండిస్తూ గుంటూరు జిల్లా రైతు సంఘాధ్యక్షులు శ్రీ మందపాటి నాగిరెడ్డి ఈ దిగువ ప్రకటన చేస్తున్నారు.

"రిజిస్ట్రేషను చేయించవలసిన అవసరమున్నవారు ఈ మధ్య స్టాంపుల దొరకక పోవుటచేత పరిమాపాయలు ఎక్కువపెట్టించి దీకటి బజారులో కొనుక్కొని అనేక ఇబ్బందుల పాలగుచున్నారు.

స్టాంపుల కొరతపై ఈమధ్య అసెంబ్లీలో ప్రశ్నించినప్పుడు, మంత్రులు త్వరలోనే స్టాంపులను విరివిగా సరఫరా చేయనున్నట్లు వాగ్దానం చేశారు. కాని ఇంతవరకు చేసిన వాగ్దానాన్ని నెరవేర్చలేదని తెలుస్తున్నది.

స్టాంపులు దొరకుటలేదు గనుక వున్న స్టాంపులలోనే వస్తాపేజులు రాయించి కొరత స్టాంపుల్‌కింద రిజిస్ట్రేషన్ అధికారికి డబ్బు రూపంలో చెల్లించవచ్చునని తెలియచేస్తూ, అయినపరూపాయలు అదనంగా చెల్లించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

కొరత స్టాంపులకు బదులు డబ్బు చెల్లించుటవలన స్టాంపు వెండర్లకు గిట్టుబాటు కమిషన్, ప్రింటింగ్ బిల్లులు, స్టాంపు పేపరు ఖర్చు ప్రభుత్వానికి కలసివస్తున్నది. ఇది దొందన్నట్లు అయిదు రూపాయలు అదనంగా చెల్లించమనుట ఎందుకో అనూహ్యం

స్టాంపుల కొరత ఏర్పడుటకు కారణం ప్రభుత్వ అనమర్థతేగాని, ప్రజల అపరాధం కాదు. దాని ప్రభుత్వం వారు ప్రజలకు స్టాంపులు అందించవలసిన బాధ్యతను విస్మరించి ప్రజల్ని అదనంగా అయిదు రూపాయలు చెల్లించమంటున్నారు. ఇది ఏ విధంగానూ న్యాయంకాదు.

రోజు రోజుకు పెరిగిపోతున్న ధరలతో పన్నులతో సతమత పడుతున్న పేద, మధ్య తరగతి రైతాంగానికి ఈ ఉత్తర్వు మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టు అవుతుంది.

ప్రభుత్వంవారు రిజిస్ట్రేషనుకు స్టాంపుల అమ్మకాక, అదనంగా అయిదు రూపాయలు వసూలుచేసే బదులుకి వెంటనే స్వస్తిచెబుతూ కొంత స్టాంపులకు సరిపడుతున్నట్లు వసూలు చేయమని పత్రాలు పంపాలని కోరుతున్నాను.

అయిదు రూపాయలు వసూలు చేసిన చోట్ల తిరిగి ఆ కొసుగోలుదార్లకు అదనంగా వసూలుచేసిన సొమ్ము వాపసు చేయుట ఉచితమని విజ్ఞప్తి చేస్తున్నాను.

మధురైలో 34 మంది విషాహారానికి గురి

మధురై, అక్టోబరు 6

విష ఆహారము భుజించినందున 26 మంది నేడిక్కడ పెరియకుళం హాస్పటల్‌లో అడ్మిటయ్యారు. ఆహారము భుజించిన కొద్ది సేపటిలోనే వాంతులు అయ్యాయని తెలియచేసారు.నిన్నటిరోజుకూడ మరి ఇద్దరు అడ్మిటయ్యారు.

రుమేనియాకు మార్క్సిస్టు నాయకులు

వర్కర్సుపార్టీలో పాల్గొనటానికి

న్యూఢిల్లీ, అక్టోబరు 7

రుమేనియా వర్కర్సు పార్టీ మహాసభలో పాల్గొనడానికి మార్క్సిస్టుపార్టీ నాయకులు శ్రీ ఎం. బసవపున్నయ్య, శ్రీ ప్రమోద్‌దాసుగుప్త అక్టోబరు 11 న బుఖారెస్టు వెళుతున్నారు.

ఇతర తూర్పు యూరపుదేశాలు వెళ్ళడానికి వారికి పాస్‌పోర్టు యివ్వడానికి ప్రభుత్వం నిరాకరించింది.

అక్టోబరు విప్లవ అర్ధశత వార్షికోత్సవాలలో పాల్గొనడానికి వారిని సోవియట్ యూనియన్ ఆహ్వానించలేదని మార్క్సిస్టు పార్టీ వర్గాలు తెలియచేస్తున్నాయి.

రుమేనియా కమ్యూనిస్టుపార్టీ నాయకత్వంతో వారు సంప్రదింపులు జరుపుతారని భావించబడుతోంది.

ఆదిలాబాద్‌జిల్లా నిర్మల్‌లో 15 వ వన్యమృగ సంరక్షణ దినం భారీఎత్తున అక్టోబరు 8 న జరుపబడింది.

మార్క్సిస్టు పార్టీకి రాజీనామా

(1 వ పేజీ తరువాయి)

(8) గడ్డం లాలన్, (9) దుంగా రాములు, (10) దుంగా పాపయ్య (వీరంతా కాండిడేట్ సభ్యులు)

వారు తమ రాజీనామా లేఖలో యీ క్రింది విధంగా తెలియజేశారు.

"భారత కమ్యూనిస్టుపార్టీ దీర్ఘకాలం యిందులో కొనసాగింది కమ్యూనిస్టులం. పార్టీ దీర్ఘకాల తత్వాత మార్క్సిస్టుల దుందుడుకు విప్లవ పదజాలానికి మోసపోయి ఆ పార్టీలో చేరాము. ఆ పార్టీ పదజాలానికి మోసపోయి నూతనంగా చేరిన సభ్యులం కొందరం వున్నాము.

అయితే మార్క్సిస్టు పార్టీ ముఖ్య తత్వంతోనూ, గ్రూపుల కతీతంగా నూ తయారయ్యింది. మాటల్లో బహుజనావాన, చేతల్లో విచ్ఛిన్న కార్యక్రమాలు చేస్తున్నది. కార్మిక సంఘాలు పీల్చుతం ఆ పార్టీలోని పై నాయకత్వంమంది క్రింది నాయకత్వంవరకూ విత్త విత్తుత్వమై పోయింది. పైపటన లన్నిటినీ చూసి తలదిమ్మెక్కిన మేము మార్క్సిస్టుపార్టీ మోసపు మాటలతో కష్టజీవులను ద్రోహం తలపెట్టలేక మార్క్సిస్టు పార్టీలో మాకుగల ప్రాథమిక సభ్యత్వాలను రాజీనామాయిస్తూ నిజమైన కష్టజీవుల పార్టీయైన భారత కమ్యూనిస్టుపార్టీలో మమ్ములను చేర్చుకొని మానవలను పార్టీకి వినియోగించుకోవలసిందిగా కోరుతున్నాము. మా వలె మోసపోయిన సోదరులందరూ నిజం గ్రహించి మోసకారి పార్టీయైన పార్టీకి రాజీనామాయిచ్చి భారత కమ్యూనిస్టు పార్టీ లో చేరవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము."

తమను కమ్యూనిస్టుపార్టీలో చేరుకోవలసిందిగా విజ్ఞప్తిచేస్తూ విజయపురి పట్టణ కమ్యూనిస్టు కమిటీకి లేఖ వ్రాశారు.

ఉత్తరప్రదేశ్‌లో కమ్యూనిస్టు మంత్రులు

(1 వ పేజీ తరువాయి)

సమావేశంలో ఏకాభిప్రాయం వ్యక్తమైనట్లు తెలియవస్తున్నది. అయితే ఆ తర్వాత గైకొనే ముందు, పార్టీ డిమాండ్‌ను అంగీకరించవలసేందుకు గట్టి ప్రయత్నం జరగాలని సమావేశం అభిప్రాయపడినట్లు వార్త తెల్పుతున్నది

ఉత్తరప్రదేశ్ జిల్లాసంఘటన ప్రభుత్వంలో కమ్యూనిస్టు నాయకులిద్దరు మంత్రులుగా వున్న విషయం పత్రికా పాఠకులకు విదితమే. వీరు: ఆహారమంత్రి శ్రీకార్కండేరాయ్. డిప్యూటీ హోంమంత్రి శ్రీ రుస్తుమ్ సతీన్.

పార్టీ నాయకుల అరెస్టుకు ఖండన

ఉత్తర కాశీజిల్లా పార్టీ కార్యకర్తలు శ్రీ కమలరామ్ నౌతియాల్‌తోసహా ముగ్గురు పార్టీ కార్యకర్తలను అరెస్టు చేయటంపట్ల ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి తీవ్ర ఆందోళనను వ్యక్తం చేసింది.

ప్రజావ్యతిరేకమైన ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టాన్ని రద్దు చేయాలని ప్రదేశ్ కమ్యూనిస్టుపార్టీ ఆందోళన చేస్తూ ఉండగా, ప్రభుత్వంతో జాగ్రత్తమీదవున్నకమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలనే ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టంక్రింద అరెస్టు చేయటం అత్యంత నిరాకరణమైన విషయంగా సమావేశం తన తీర్మానంలో పేర్కొన్నది.

అరెస్టు చేయబడిన పార్టీ కార్యకర్తలను వెన్వెంటనే విడుదల చేయాలని, ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టాన్ని ప్రయోగించరాదని, ఉత్తరకాశీ జిల్లా మెజిస్ట్రీటును బదిలీచేసి పార్టీ కార్యకర్తల అరెస్టు ఉపసంహరించి నిరాకరణకావాలని ప్రదేశ్ కమ్యూనిస్టుసమితి డిమాండ్ చేసింది.

జాన్సన్‌కు రక్తంతో లేఖలు

వియత్నాం యుద్ధానికి వ్యతిరేకంగా

బ్రాగ్, అక్టోబరు 7

వియత్నాం వ్యవహారంలో అమెరికా జోక్యం చేయకున్నందుకు నిరసన తెలియజేస్తూ. దక్షిణ వియత్నాంలోని బౌద్ధమత గురువు ఒకరు తన ముంజేతిని కోసుకుని, ఆ రక్తంతో అమెరికా అధ్యక్షుడు జాన్సన్‌కి ఒక లేఖ వ్రాశారు.

జాన్సన్ సహకారంతో బౌద్ధులను హింసిస్తున్నందుకు, దక్షిణ వియత్నాం అధ్యక్షునికి, జనాన ప్రధాన కార్యదర్శి ఉథాంట్‌కు థిన్ మిన్ ట్రుంగ్ రక్తంతో వివరణ లేఖలు వ్రాశారు. ఆయన వయస్సు 26 సంవత్సరాలు.

ఈవారంలో జాన్సన్‌కు రక్తంతో వ్రాయబడిన లేఖలు రెండు సంవత్సరాలయి. బుద్ధిస్టు నాయకుడు థిక్ట్రీక్ క్వాంగ్ అనువడులే వారిద్దరూ.

గత గురువారం లాంకో బౌద్ధమత గురువు జాన్సన్‌కు రక్తంతో లేఖ వ్రాశారు.

నార్వేలో భారత రాయబారిగా శ్రీ యస్. వెంకటేశ్వరరావును నియమించారు.

అరబ్బుల ఓటమికి కారణాలు

కైరో పత్రికా సంపాదకుని వివరణ

కైరో, అక్టోబరు 6

ఈజిప్టు బలగాలు తమకున్న ఆయుధాలను సక్రమంగా ఉపయోగించడం తెలియకపోవడం మూలాన, ఇజ్రాయిల్ ప్రారంభించిన మొదటి విమాన దాడుల తర్వాత కొంతమంది సీనియర్ అధికారులు అత్యాగ్రహ ఒకస్థితిలో వున్నకారణంగా గత జూన్ యుద్ధంలో తమకిన్న వెనక్కి తగ్గవలసి వచ్చిందని స్థానిక వార్తా పత్రిక సంపాదకుడు మహమ్మద్ హస్నైనియన్ హెకల్ నేడిక్కడ చెప్పారు.

యుద్ధం ప్రారంభం కాకముందే ఈజిప్టు తన బలగాలను సినాయ్‌కి తరలించింది. అధునిక యుద్ధం అంటే ఆయుధాల ప్రోగు చేయడమేకాదు. వాటిని యెలా ఉపయోగించాలో కూడా తెలుసుకుని వుండాలి అని ఆయన అన్నారు.

సిరియా యుద్ధరంగంనుండి ఇజ్రాయిల్ సమీకరణను నెట్టి వేయాలన్నది. ఈజిప్టు మొదటి వైఫల్య యత్నమగడ. మొదటగా దాడి ప్రారంభించడానికి నిర్ణయించుకున్నప్పుడు దాడి చేయడానికి కాకుండా రక్షణకు ప్రయత్నించేసి వుండాల్సింది.

ఇజ్రాయిల్‌కు బోలెడంత సహాయంచేసి, నడిపి. అలాగే అసాధారణమేధో సంపత్తిని ఇజ్రాయిల్ ఉపయోగించింది. పనకు గణనీయమైన సామాగ్రివున్నది. అయితే దానిని సరిగా ఉపయోగించుకోలేకపోయాము.

అరబ్ రంగాలను క్రమంగా సమన్వయీకరించివల్లయితే యేమి జరిగేదో చెప్పనవసరంలేదని అన్నారు.

ఉత్తర వియత్నాంలో అమెరికా దాడులు

ఆరుగురు పౌరులు మృతి

సైగాన్, అక్టోబరు 7

ఉత్తర వియత్నాంలో అమెరికా దాడులు జరిపినట్లు తెలియవస్తున్నది. అయితే ఆ తర్వాత గైకొనే ముందు, పార్టీ డిమాండ్‌ను అంగీకరించవలసేందుకు గట్టి ప్రయత్నం జరగాలని సమావేశం అభిప్రాయపడినట్లు వార్త తెల్పుతున్నది

ఉత్తరప్రదేశ్ జిల్లాసంఘటన ప్రభుత్వంలో కమ్యూనిస్టు నాయకులిద్దరు మంత్రులుగా వున్న విషయం పత్రికా పాఠకులకు విదితమే. వీరు: ఆహారమంత్రి శ్రీకార్కండేరాయ్. డిప్యూటీ హోంమంత్రి శ్రీ రుస్తుమ్ సతీన్.

పార్టీ నాయకుల అరెస్టుకు ఖండన

ఉత్తర కాశీజిల్లా పార్టీ కార్యకర్తలు శ్రీ కమలరామ్ నౌతియాల్‌తోసహా ముగ్గురు పార్టీ కార్యకర్తలను అరెస్టు చేయటంపట్ల ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి తీవ్ర ఆందోళనను వ్యక్తం చేసింది.

ప్రజావ్యతిరేకమైన ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టాన్ని రద్దు చేయాలని ప్రదేశ్ కమ్యూనిస్టుపార్టీ ఆందోళన చేస్తూ ఉండగా, ప్రభుత్వంతో జాగ్రత్తమీదవున్నకమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలనే ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టంక్రింద అరెస్టు చేయటం అత్యంత నిరాకరణమైన విషయంగా సమావేశం తన తీర్మానంలో పేర్కొన్నది.

అరెస్టు చేయబడిన పార్టీ కార్యకర్తలను వెన్వెంటనే విడుదల చేయాలని, ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టాన్ని ప్రయోగించరాదని, ఉత్తరకాశీ జిల్లా మెజిస్ట్రీటును బదిలీచేసి పార్టీ కార్యకర్తల అరెస్టు ఉపసంహరించి నిరాకరణకావాలని ప్రదేశ్ కమ్యూనిస్టుసమితి డిమాండ్ చేసింది.

పశ్చిమ రాజ్యాలచే బడుగు దేశాల నిలువు దోపిడి

ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాల అధ్వాన్నస్థితికిదేకారణమని రష్యా వివరణ

న్యూయార్క్, అక్టోబరు 7

బడుగుదేశాల ఆర్థిక పరిస్థితి ప్రస్తుతం ఇంత అధ్వాన్నస్థితిలో వుండటానికి పశ్చిమ రాజ్యాల దోపిడీయే ప్రధాన కారణమని సోవియట్ ప్రతినిధి వి.వి. యుఖరోవ్ నిన్న ఐ.రా.స. ఆర్థిక వ్యవహారాల కమిటీలో ప్రసంగిస్తూ విమర్శించారు

ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాలనుంచి ప్రతి ఏటా ఎంతెంత కొల్లగొడుతున్నదీ అంకెలతోసహా ఆయనవివరించారు.

పశ్చిమయూరప్ పెట్టుబడిదారీదేశాలేబడుగు దేశాలఅధ్వాన్నఆర్థికస్థితికికారణమనిచెప్పారు

పెట్టుబడిదారీ దేశాల విధానానికి విరుద్ధంగా సోవియట్ యూనియన్ బడుగుదేశాల ఆర్థిక, పారిశ్రామికాభివృద్ధికిగాను 600 పరిశ్రమలు, సంస్థల నిర్మాణానికి సాంకేతిక సహాయం అందచేస్తున్నదని చెప్పారు.

మొత్తం ప్రపంచ పారిశ్రామిక ఉత్పత్తిలో 20 శాతం మేరకు ఈ ఏడాది సోవియట్ యూనియన్ పారిశ్రామిక ఉత్పత్తి అన్నాయని ఉక్కు ఉత్పత్తి 10 కోట్ల టన్నులు మించుతుందని అన్నారు.

అమెరికా, తదితర పశ్చిమదేశాల స్వార్థంతో అరబ్ మార్కెటులను అక్రమంగా ఆదేశాలకు ఇజ్రాయిల్ ఎగుమతి ఆర్థిక కష్టాన్ని కల్గిస్తున్నదని విమర్శించారు.

పశ్చిమాసియాలో ఏర్పడిన అస్థిర రాజకీయ పరిస్థితివల్ల ఆ ప్రాంతంలోని దేశ

రేడియో

మంగళవారం అక్టోబరు 10
శక 1888 * ఆశ్వయుజ 18

విజయవాడ

357.1 మీ. (840 కిలోసై)

ఉదయం 6.00 వందేమాతరం. సుప్రభాతం, ప్రసారవిశేషాలు; 6.10 భక్తిరంజని; 6.40 అం. వా: 6.45 సూక్తిముక్తావళి; 6.50 బజారుధరలు; 6.55 విశాఖ సంగీతం; 7.00 తె. వా: 7.15 ఎమ్. వి. రమణమూర్తి గాత్రం: 7.45 సంగీతకిణి. జానియర్లకు; 8.00 అం. వా: 8.15 హిం. వా: 8.30 పాఠాల మునిరత్నం - వయోలిన్; 9.00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికుల కార్యక్రమం; 1.00 వనితావాణి; 1.30 అం. వా: 1.40 హిం వా: 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన - ప్రసారం సమాప్తి.

సాయంత్రం: 5.30 స్థానిక ప్రకటనలు; 5.35 లలిత సంగీతం; 6.00 అం. వా: 6.05 ప్రాం వా: 6.15 వాద్యబృందం; 6.25 ప్రకటింపబడును; 6.30 పంటసిరులు; 7.00 తె. వా: 7.15 హైదరాబాద్ వలె 7.45 చిత్ర తరంగిణి; 8.00 ఉత్తరాలకు జవాబులు; 8.15 కథలో నీయతి రాహిత్యము - ప్రసంగం; 8.30 ఫిల్ము నుండి రిలే; 8.40 ప్రాదేశిక సుగం సంగీతం. 9.00 అం. వా: 9.15 ఫిల్ము నుండి రిలే; 9.30 మహాషాయర్ సుర్తని - కథా కాలక్షేపం 10.30 అం. వా. 10.35 జన గణ మన - ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - (ఎ)

405.4 మీ. (740 కిలోసై.)

ఉదయం: 6.00 వందేమాతరం-సంగీతత్వని - కార్యక్రమ వివరణ; 6.10 భక్తిరంజని; 6.40 అం. వా: 6.45 సూక్తిముక్తావళి; 6.50 వాద్య గోష్ఠి; 7.00 తె.వా: 7.15 వి. రిలే, 7.45 సుగం సంగీతం. 8.00 అం. వా: 8.15 హిం. వా: 8.30 వి: రిలే: 9.00 వాతావరణసూచన - ప్రసారసమాప్తి.

మధ్యాహ్నం 12.30 కార్మికుల కార్యక్రమం: 1.00 వి. రిలే; 1.30 అం. వా: 1.40 చిత్రగీతం; 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన - గానసుధ 2.30 సమాప్తి.

సాయంత్రం: 5.30 స్థానిక ప్రకటనలు; 5.35 వి. రిలే; 6.00 అం. వా: 6.05 ప్రాం. వా: 6.15 ప్రాం. వా. ఉర్దూ: (హైదరాబాద్, కడపటి మాత్రమే) 6.25 ముఖ్యప్రకటనలు; 6.30 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7.00 తె. వా: 7.15 వెలుగుబాట; 7.30 రేడియో వార్తావాహిని; 7.45 విజయదశమి ప్రాముఖ్యము - ప్రసంగం: 7.55 విశాఖ సంగీతం; 8.00 మీదు కోరినపాటలు; 8.30 న్యూస్ రిలే; 8.40 వాద్య సంగీతం; 9.00 అం. వా: 9.15 ఫిల్ము నుండి రిలే; 9.30 మహిషాసుర మర్దని - కథా కాలక్షేపం; 10.30 అం. వా 10.35 హిం. వా: 10.40 వాతావరణ సూచన - జన గణ మన - సమాప్తి.

కడప

393.3 మీ. (900 కిలో సై)

పా॥ 5.30 నుండి రాత్రి 10.40 వరకు శనివారములు మాత్రం

పా॥ 5.30 నుండి రా॥ 11.10 వరకు

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలో సై.)

పా॥ 5.30 నుండి రా॥ 10 40 వరకు

హైదరాబాద్ - (బి)

283 మీ (1060 కిలో సై.)

మధ్యాహ్నం: 2.00 బహదూర్‌ఖాన్ - కరోడ్; 2.10 ఉ. వా: 2.20 కన్నడపాటలు; 2.30 ప్రేమ కార్యక్రమం - హిందీ; 3.00 ప్రసార సమాప్తి.

రాత్రి 8.00 మరాఠీ శ్రోతలకు; 8.30 వసంత్‌ఖాన్; 9.15 ఉ. వా: 9.30 ఉర్దూలో కార్యక్రమము; 10.00 జన గణ మన - ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలో సై.)

ఉదయం: 6.27 వందేమాతరం, సుంగళ గానం: 6.30 నేటి కార్యక్రమ వివరణ; 6.40 అం. వా: 6.45 సంగీతామృతం; 7.00 తె. వా: 7.15 సంగీత సుధ; 7.30 వి. రాజాంఅయ్యర్ - గాత్రం: 8.00 అం. వా: 8.15 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం. 11.55 ప్రాంతీయ కేంద్రగళు: 1.00 అంగ్లమాన: 1.30 అం. వా 1.40 హిం. వా 1.50 తె. వా: 2.10 ప్రసార సమాప్తి.

(211.3 మీ (1420 కిలో సై)
[సా॥ 5.30 నుండి 6 05 వరకు]
60.38 మీటర్లు గూడా)

సాయంత్రము 5.30 ఆంగ్లం: 6.00 అం. వా: 6.05 ప్రాంతీయ కేంద్రాలు; 6.30 మన దేశములో వ్యవసాయాభివృద్ధి - ప్రసంగం: 6.40 శ్రోతల లేఖలు. 6.50 సిల్మ్ సంగీతం: 7.00 తె. వా 7.15 సంగీత మంజరి; 7 25 శ్రోతల అభిమతం: 7.30 చిత్రగానం: 8.00 సెల్లులాయిడ్ - సంగీత దానకం, 8.30 న్యూస్ రిలే; 8.40 జానపద గేయాలు: 9 00 అం. వా. 9.15 ఫిల్ము నుండి రిలే, 9.30 అంగ్లం: 10.30 అం. వా 10.35 వాతావరణసూచన - జన గణ మన ప్రసార సమాప్తి.

క్రీడారంగం

దులీప్ ట్రోఫీ క్రికెట్

అనుభవజ్ఞులైన ఆటగాళ్ళతో దక్షిణ మండల జట్టు

హైదరాబాదు, అక్టోబరు 7

అక్టోబరు 21, 22, 23 తేదీలలో బెంగుళూరులో దులీప్ ట్రోఫీకోసం ఉత్తర మండలంతో జరిగే పోటీలో పాల్గొనటానికి దక్షిణ మండలం చాలా బలమైన టీమును ఎన్నిక చేసింది.

సెలెక్షన్ కమిటీలో శ్రీ గులామ్ అహ్మద్ (అధ్యక్షులు) శ్రీ పి. డి. గోపాల్, డాక్టర్ కె. తిరువయ్య. శ్రీ ఎన్. యస్ ఆర్. ఎంతలు, దక్షిణ మండల కెప్టెన్ శ్రీ ఎమ్. ఎస్. జయసింహ. భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు కార్యదర్శి శ్రీ ఎన్ కరియప్ప వున్నారు.

తరోజు ఎన్నికచేసిన 14 మంది టీములో 5 గురు బ్యాటర్లు, 5 గురు బౌలర్లు, 4 గురు స్పిన్నరు ఆటగాళ్ళు వున్నారు.

ఎన్నికయినవారు అనుభవంకలఆటగాళ్ళను ఎన్నికచేయాలని. వారే ప్రతిభ చూపుతున్నారు. గోవిందరాజ్ కె ఆర్. రాజగోపాలన్‌కు కూడా టీములో అవకాశం యిచ్చారు.

చివరనుఆడే 11 మందిని తరువాత 14 మంది నుండి ఆటగాళ్ళందరూ జాగ్రత్తపడాలి.

జయసింహ (కెప్టెన్) పటౌడీ, అబ్బాస్ అలీబేగ్, అమర్‌నాథ్, డి. గోవిందరాజ్ (అంతా హైదరాబాదునుండి) బి. ఎస్. చంద్రశేఖర్, ప్రసన్న, సుబ్రమణ్యం, సుందరన్ (అంతా మైసూరునుండి). వెంకటరాఘవన్. ఎ. జి. మిల్కాసింగ్, వి. ఎ. కుమార్, జెల్లియన్స్ కె. ఆర్. రాజగోపాల్ (అంతా మద్రాసు నుండి.)

సి. డి. గోపాల్ టీముకు మానేజర్‌గా వ్యవహరిస్తారు.

ఢిల్లీ జట్టుపై మద్రాసు విజయం

సంతోష్‌ట్రోఫీ ఫుట్‌బాల్‌లో

కటక్, అక్టోబరు 7

సంతోష్‌ట్రోఫి ఫుట్‌బాల్ పోటీలలో మద్రాసు జట్టు ఢిల్లీ జట్టును 4.3 గోలులతో వోడించి క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకుంది.

బలమైన ఈ రెండు టీములవారూ, సరి సమానంగాఆడారు. ఆటసగభాగానికి ఢిల్లీజట్టుది పైచేయిగా వుంది. బలే ఇంటర్‌వెల్ తరువాత ఆట, స్థలంలో టీములు మారటంతో మద్రాసు జట్టు పైచేయి సంపాదించింది.

ఆసియా జూనియర్ టెన్నిస్

భారతీయజట్టు ఎన్నిక

పూనా, అక్టోబరు 7

కౌలాలంపూర్‌లో అక్టోబరు 21 న ప్రారంభమయే, జూనియర్ టెన్నిస్ ఛాంపియన్ షిప్‌లో పాల్గొనే భారత టీములో మద్రాసునుండెందిన ఆనంద్ అమృతరాజ్, విజయ్ అమృతరాజ్, కలకత్తాకు చెందిన గౌరవ్ మిశ్రాలు వుంటారు. పూనాకు చెందిన కమలేష్ స్టాండ్‌బైగా వుంటారు.

భారత టెన్నిస్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యుడు పి. కె. కర్మ టీముకు ఆట ఆడని కెప్టెన్‌గానూ, మానేజర్‌గానూ వ్యవహరిస్తారు.

ఇతర క్రీడా వార్తలు

హైదరాబాదు, అక్టోబరు 7

అంతర్విశ్వవిద్యాలయ దక్షిణ మండల ఫుట్‌బాల్ పోటీలలో బెంగుళూరుజట్టు నుండి జట్టుపై 2 [గోలులతో వోడించింది. ఈ పోటీలు ఈ రోజు ఇక్కడ ప్రారంభమయ్యాయి.

ఆంధ్ర జట్టు మైసూరు వ్యవసాయ విశ్వ విద్యాలయ జట్టును 2.1 గోలులతో వోడించింది. నాగపూర్ జట్టు కర్ణాటక జట్టును కూడా 2.1 గోలులతోనే వోడించింది.

* * *

న్యూఢిల్లి, అక్టోబరు 7

ఇక్కడ జరుగుతున్న దులీప్ ట్రోఫీ క్వార్టర్ ఫైనల్స్‌లో ఉత్తర మండలజట్టు తొమ్మిది వికెట్లతేడాతో పైచేయిగావుంది.

ఉత్తర మండలం మొదటి ఇన్నింగ్స్‌లో 323 పరుగులకు అంతా ఆవుటయ్యారు.

తూర్పు మండలం మొదటిఇన్నింగ్స్‌లో 194 పరుగులకు అంతా ఆవుటయ్యారు.

* * *

తిరువనంతపురం, అక్టోబరు 7

ఇక్కడ జరుగుతున్న స్థిల్ వాకీ పోటీలలో పెప్సు జట్టు గుజరాత్ జట్టును 1.0 గోలులతో వోడించింది

సంగక వారంవారం ఏ జరిగే క్వార్టర్ ఫైనల్స్‌లో ఇదివరకటి ఛాంపియన్లయిన మైసూరుజట్టుతో పెప్సుజట్టు ఆడుతుంది.

* * *

విజయవాడ, అక్టోబరు 7

టి. వి. రామయ్య స్మారకట్రోఫీకోసం జరుగుతున్న రాంఫెరుజీ ట్రోఫీ క్రికెట్ పోటీలలో ఏడు క్రికెట్ట్రెమ్ము ఎవర్‌గ్రీన్ క్రికెట్ట్రెమ్ము 26 పరుగులతో వోడించింది. ఏడో క్రికెట్ట్రెమ్ము 73 పరుగులకు అంతా ఆవుటు (సి. హెచ్. రాజా 31 పరుగులు)

ఎవర్‌గ్రీన్ క్రికెట్ క్లబ్బు 52 పరుగులకు అంతా ఆవుటు (రవీంద్ర కుమార్ 7 పరుగులకు 5 వికెట్లు).

బలప్రయోగం ద్వారా దేశ సరిహద్దుల్ని మార్చేకాలం తీరింది

తాంజుంగ్ విలేకరికి ప్రధాని ఇంటర్వ్యూ

న్యూఢిల్లి, అక్టోబరు 7

ప్రపంచ శాంతిని పరిరక్షించటంలోనూ, ఏషియా మరియు ఆఫ్రికా దేశాల స్వాతంత్ర్యాన్ని సమర్థించటంలోనూ, ఐ.రా.స. క్రియాశీల పాత్ర నిర్వహించగలదని భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి. యుగోస్లావియా వార్తా సంస్థ తాంజుంగ్ విలేకరికి యిచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో చెప్పారు.

ఇలా సహకారం ద్వారా దేశ సరిహద్దుల్ని మార్చే యుగం అంతరించిందని. ఈ విషయమే ప్రపంచ ప్రజాభిప్రాయాన్ని అందరూ గౌరవించాలని అన్నారు.

ఈ అంశాన్ని ఐ.రా.స.ఎజెండా త్వరితాలాలని ఆమెఅన్నారు. ఇందిరాగాంధి తూర్పుయూరప్ దేశాల పర్యటన సందర్భంలో తాంజుంగ్ వార్తా సంస్థ ఈ ఇంటర్వ్యూ జరిపింది.

పశ్చిమాసియాలో శాంతి పునరుద్ధరణకు జూన్ 4 వ తేదీ స్థానంలోకి ఉభయ పక్షాల సైన్యాలు వెళ్ళాలని ఇందిరాగాంధి పునరుద్ఘాటించారు.

తూర్పుయూరప్ దేశాల నాయకులతో భారతదేశానికి అయా దేశాలకూ మధ్య గల సంబంధాలు, సమస్యల గురించేగాక, ప్రధాన ప్రపంచ సమస్యల గురించికూడా చర్చలు జరుపుతానని ఆమె అన్నారు

సోవియట్ ప్రధాని కోసిగిన్‌తో, వార్సా వెళుతూ మాస్కోలో చర్చలు జరిపేందుకు ఆమెకు అవకాశం లభించటంపట్ల సంతోషమని ఆమె చెప్పారు

ఎట్టిపరిస్థితిలో సమస్యపై టిటో నాయకులతో చర్చలు జరుపుతానని ఆమె అన్నారు. ఈరోగా మూడు దేశాల పర్యటన న్యూయార్క్‌లో సమావేశమయి భవిష్యత్ కార్యక్రమంగురించి పరిశీలన జరుపుతారని తెలిపారు.

శాంతియుత సంప్రదింపుల మినహా వియత్నాం సమస్యకు మరో పరిష్కార మార్గం లేదని స్పష్టం చేశారు.

గుంటూరులో రాష్ట్ర గవర్నర్‌కు సన్మానం

గుంటూరు, అక్టోబరు 7

ప్రతి పనికీ ప్రభుత్వంమీద ఆధార పడక, స్థానిక సంస్థలు ఉద్యోగులైన దాతల నుంచి వచ్చే విరాళాలతో, ప్రజాహిత కార్యక్రమాలు కొనసాగించాలని, రాష్ట్ర గవర్నర్ శ్రీ పట్టం తానుపిళ్ళే ఈరోజు గుంటూరు మున్సిపాలిటీ అధ్యక్షుడిగా తనకు జరిగిన సన్మానానికి జవాబు చెప్తూ సలహా యిచ్చారు.

రాజకీయ తగాదాలనువిస్మరించి కొన్నిపనులు చేయాలని కోరారు.

గవర్నర్‌కు ఛైర్మన్ శ్రీ హనుమయ్య సన్మాన పత్రం అందజేస్తూ గుంటూరు పట్టణానికి మంచినీటి సరఫరా పథకం మంజూరుకు, కాజవద్ద వంతెన నిర్మాణానికి, సంగమగిరివద్ద రైలుకోసుపై ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి గవర్నర్ తన పలుకుబడి వినియోగించాలని కోరారు.

జిల్లా పరిషత్ హాలులో జరిగిన తొలిసభకు ఆంధ్ర విశ్వ విద్యాలయం వైస్ - ఛాన్సలర్ శ్రీ కె ఆర్. శ్రీనివాస అయ్యంగార్, జిలా కలెక్టర్ శ్రీ వెంకటరత్నం, జిలా పరిషత్ ఛైర్మన్ శ్రీ మందూరి నాగేశ్వరరావు, ఎలుపు ఆధికారు. అనధికార ప్రముఖులు హాజరయ్యారు.

చైనాలో పాకిస్తాన్ బృంద సుహృద్భావ పర్యటన సమాప్తి

హాంకాంగు, అక్టోబరు 7

పాకిస్తాన్ సమాచారమంత్రి శ్రీ భుట్టా షాంబుద్దీన్ నాయకత్వంలో చైనా పర్యటించిన సుహృద్భావక బృందం ఒకటి ఈరోజు షాంఘైనుండి పాకిస్తాన్‌కు తిరిగి వెళ్ళిందని చైనా వార్తాసంస్థ తెలియజేసింది

ప్రభుత్వ చిహ్నాలను, నివాసాలను తప్పక నిషేధంగా ఉపయోగించరుగుకు హైదరాబాదువ్యాపారి జి ఆర్. గోపాలకృష్ణకు సిటీమజిస్ట్రేట్ శ్రీమతి టి. సరస్వతీదేవి శిక్ష విధించారు.

నాగా ప్రతినిధుల తిరుగు ప్రయాణం

ఇంతటితో సంప్రతింపులు ముగియలేదని నాగా నాయకుని ప్రకటన

న్యూఢిల్లీ, అక్టోబరు 7

నాగా ప్రతినిధులు హఠాత్తుగా ఢిల్లీ విడిచిపెట్టి కోహిమా వెళ్ళడంవల్ల ఢిల్లీలో తీవ్ర వైఖరిని తీసుకున్నారు.

భారత ప్రభుత్వం కోరితే సంప్రతింపులు తిరిగి ప్రారంభిస్తామనీ. నాగా సమస్య శాంతియుతంగా పరిష్కారం కావాలని తాము భావిస్తామనీ నాగా ప్రతినిధివర్గ నాయకుడు రామ్మో చెప్పారు.

కేంద్ర ప్రభుత్వంతో నాగా ప్రభుత్వం జరిపే సంప్రతింపులు నాగా జాతీయ పోరాటంలో భాగమేనని, సంప్రతింపుల్లో ప్రతిష్టంభన ఏర్పడినంత మాత్రాన తమ జాతీయ పోరాటం నిలిచిపోయినట్లు భావించరాదనీ రామ్మో చెప్పారు.

తాము ఢిల్లీనుండి హఠాత్తుగా తిరిగివచ్చినంత మాత్రాన సంప్రతింపులు తిరిగి జరగవని అర్థం కాదని నాగా మామి విదేశ మంత్రి శ్రీ టి. యస్ అంగామ్ చెప్పారు.

రెండవసారి కలుసుకోవాలని ప్రధాని ఇందిరాగాంధి నిరాకరించిందనే కారణంతో. నాగా ప్రతినిధి వర్గం వెళ్ళిపోవడానికి ప్రత్యేక కారణాలు వున్నాయని భావించబడుతోంది. అక్టోబరు 12 న నాగా పార్లమెంటు సభ్యులు వేళ్ళిన ఈ సందర్భంగా అభిజ్ఞ వర్గాలు ప్రధాన కారణంగా తెలియజేస్తున్నాయి.

నాగా ప్రతినిధివర్గం వెళ్ళిపోవడానికి ముందు వారి నాయకుడు శ్రీ జె. కె. సుభాయ్, ఇందిరాగాంధి వల్ల తమకు గౌరవం కలదనీ, తిరిగి సంప్రతింపులకు ఢిల్లీ రావడానికి తాము సంతోషంగా అంగీకరిస్తామనీ విదేశాంగ శాఖ అధికారులు కలుసుకోగా చెప్పినట్లు తెలియజేశారు.

నిన్న నాగా ప్రతినిధివర్గాన్ని కలుసుకోడానికి ప్రధాని నిరాకరించారనడం తప్పనీ, అక్టోబరు 6 న కాకుండా, అక్టోబరు 7 న కలుసుకుంటా నని తమకు చెప్పారనీ విదేశాంగ వ్యవహారాలమంత్రిత్వశాఖ ప్రతినిధి చెప్పారు.

రాజకీయ కారణాలదృష్ట్యా తమ ప్రతినిధి వర్గాన్ని ప్రధాని ఇందిరాగాంధి రెండవసారి కలుసుకో నిరాకరించారని ప్రతినిధివర్గ నాయకుడు రామ్మో చెప్పారనీ, మళ్ళీ పెట్టడానికి మాత్రమే ఆయన ఆ విధంగా చెప్పడం జరిగిందనీ అన్నారు

నాగా నాయకులతో సంప్రతింపులు

స్వస్తి చెప్పలేదనీ, కొనసాగుతాయనీ ప్రధాని ధృవీకరణ

న్యూఢిల్లి, అక్టోబరు 8

రహస్య నాగా నాయకులు చెప్పినట్లు, వారితో సంప్రతింపులకు స్వస్తి చెప్పలేదనీ, సంప్రతింపులు పూర్తి కాకుండా నాగా ప్రతినిధి వర్గం వెళ్ళిపోయిన మాట నను పునర్నిరీక్షించుకొని, ఒక ప్రత్యేక సమావేశంలో నేడు శ్రీమతి ఇందిరాగాంధి చెప్పారు.

ఆ విషయంపై తప్పుగా అవగాహన చేసుకున్నారనీ, కనీసం నాకు తనకు చాలా పనివున్నప్పటికీ ప్రతినిధివర్గాన్నికలుసుకోవలసిందిగా కోరాననీ అన్నారు.

నాగా భూమిలో శాంతి పరిస్థితిని గురించి విషయమనీ, మూడు సంవత్సరాలుగా కొనసాగుతున్న సంప్రతింపులు ఇంకా కొనసాగించవలసివస్తుందనీ ప్రధాని ధృవపరచారు.

ఎరిస్తితి కొద్దిగా మెరుగవుతోందనే అభిప్రాయం యింత క్రితం జరిగిన సమావేశాల్లో కలిగిందని అనీ చెప్పారు.

జమ్మూలో భాషావాయువు ప్రయోగం

15 మంది అరెస్టు

జమ్మూ, అక్టోబరు 7

స్థానిక పెద్ద గ్రౌండువద్ద, ఒక హైస్కూల్‌ద్వారానికి నిప్పంటించిన గుండ్రని చెదరగొట్టేందుకు పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు, ఆ సమూహం రాళ్ళు రువ్వినట్లు వార్త.

జమ్మూ ఎంపుగా నందర్భంగా అహింసాయుతంలో ఆలిం భారత ఉర్దూ కవితాగోష్ఠిని రాష్ట్రప్రభుత్వం ఏర్పాటుచేసిన సందర్భంలో యీ సంఘటన జరిగినట్లు తెలుస్తున్నది.

అన్నివానకడగాలు వచ్చి సంఘటనను అరికట్టేలోగా ఆ ద్వారం వార్తగా దగ్ధమయింది. ఆ ద్వారం వంద సంవత్సరాల క్రితం నిర్మింపబడినది.

ప్రదర్శకులు, గోష్ఠి జరుగుతున్న వేదికపైన, ప్రేక్షకులపైన పరోక్షంగా రాళ్ళు రువ్వారు.

దేశంలోని వివిధ ప్రాంతాలనుండి వచ్చిన కవులను మరికొన్ని ప్రాంతాలకు చేర్చారు. పోలీసులు ప్రదర్శకులపైన లాఠీఛార్జీ జరిపారు.

ఇంత వరకు 15 మంది అరెస్టు చేయడంజరిగిందని. ఇంకా కొన్ని అరెస్టులు జరగవచ్చునని డివిజనల్ పోలీసు కమిషనర్ చెప్పారు.

ఆ ప్రాంతాలలోని ఫ్యాక్టరీ కాపలా ప్రజలు రక్షణనిమిత్తము పోలీసు కాపలా ఏర్పాటు చేయబడినట్లు.

మార్క్సిస్టుల అవకాశవాదం

[జీతరువాయి]

భారత కమ్యూనిస్టుపార్టీ ప్రజాస్వామ్య కోర్కెలం అనేక కష్టనష్టాలకుగురిఅయింది. 1960 లో మాస్కోలో జరిగిన 81 పార్టీల మహాసభలో నేడు మార్క్సిస్టు పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులతో సహా కూడిన భారత కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధి వర్గం తరపున శ్రీ కే. అజయ్‌కుమార్ ఘోష్ మాట్లాడుతూ, భారత కమ్యూనిస్టుపార్టీ చైనా కమ్యూనిస్టు పార్టీతో వర్తించడానికి చాలా సార్లు యత్నించినప్పటికీ, చైనా పార్టీ నాయకత్వం చాలా దురుసుగా నిరాకరించింది. అని చెప్పారు.

ఇప్పుడు మార్క్సిస్టు పార్టీ నాయకత్వం తమ అంతరంగిక ఏడ్వమూలలో తోక్కుడు కలుగజేయబడుతున్నదనీ నాయకులను వ్యక్తిగతంగా దూషిస్తుంటే అర్థంచేసుకోవడం దూషించుతున్నదనీ చైనా పార్టీ నాయకత్వాన్ని విమర్శించుకొంటుంది.

కాని చైనా పార్టీ ధోరణి ఇవాళ కొత్తగా ప్రారంభమైందా? 1959 నుండి చైనా పార్టీ నాయకత్వం ఈ విధంగా ప్రవర్తించడం లేదా? "దాంగే రివిజనిస్టులు" అన్నవన్నీ సృష్టించింది ఎవరు? భారతదేశంలో విప్లవ కమ్యూనిస్టుపార్టీ ఏర్పాటుకు సలహా యివ్వలేదా? అది చైనా పార్టీ నాయకత్వం అప్పటి సమయంలో సోవియట్ కమ్యూనిస్టుపార్టీ పైన దాని 20 వ మహాసభ నిర్ణయాలపైన దుమ్మెత్తిపోస్తున్న జానిజిబ్జే అర్థం అవుతుంది. అటువంటప్పుడు ఈ సాంస్కృతిక విప్లవం గురించి మార్క్సిస్టుపార్టీ నాయకులు పిడివాద పోషణ ఏమిటి?

ఆధునిక రివిజనిజంమీద సాగించుతున్న గొప్ప విప్లవాత్మక, క్రియాశీల పోరాటమే సాంస్కృతిక విప్లవం. అట్టి పరిస్థితుల్లో ఈ సాంస్కృతిక విప్లవం"రెండవ ఏడాదిలో ప్రవేశించిన సమయంలో వ్రాయబడిన మార్క్సిస్టు కేంద్రకమిటీ తీర్మానం ఏమంటుందో? ఇలా అంటాంది:

"ఆధునిక రివిజనిజంకు వ్యతిరేకంగా మార్క్సిజం - లెనినిజంకోసం పోరాటం ద్వారా ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమానికి మరింత తరమైన సేవచేసింది."

1967 లో చైనా సాంస్కృతిక విప్లవం ఉధృతస్థాయిని చేరుకుంది. అందులో వైరుధ్యాలు కూడా నిర్దిష్టమయ్యాయి. కాని మార్క్సిస్టుపార్టీ ఏ వంటావాడి?

సోవియట్ కమ్యూనిస్టు పార్టీపై నిందలు

ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమంలో చీలిక రావడానికి కారణం సోవియట్ కమ్యూనిస్టు పార్టీ అనుసరించిన ఆధునిక రివిజనిస్టు సంతా అని ఆరోపిస్తాంది.

చిత్రం ఏమంటే భారత దౌత్య అధికారుల వల్ల చైనా రెడ్‌గార్డుల ప్రవర్తనను మార్క్సిస్టుపార్టీ ఖండిస్తూ బహిరంగ ప్రకటన చేయవలసివచ్చిన తరువాత. "నక్సలిజమే నంటా"గురించి పెకింగ్ రేడియో అలాగాని కెత్తుకొని చేసిన ప్రచారంతో తమకు ఏకీభావంలేదనీ. తమకు నిమిత్తంలేదనీ బహిరంగంగా ఒప్పుకోవలసి వచ్చిన తరువాత కూడా "రివిజనిజమే" ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమానికి ప్రధాన ప్రమాదం అని మార్క్సిస్టులు అంటాంది.

మావో ఎంతగా ప్రముఖకరమైన ధోరణులు ఒకవైపున స్వీకరించినప్పటికీ, మార్క్సిస్టు కేంద్ర కమిటీ "వ్యక్తిగత పార్టీలలో కొన్ని అతివాద పిడివాద ధోరణులు కొన్ని వ్యక్తిగత విషయాలపై ఉన్నట్లు, వారి సిద్ధాంతాల్లో ఆవరణలో పోరాడుతున్నాయి అని మాత్రం చెప్పి వూరుకున్నారు.

దీనినిబట్టి చూస్తే మార్క్సిస్టుపార్టీ నాయకత్వానికి సాంప్రదాయ ఆత్మగౌరవం విజ్ఞత ఏమీలేదనీ, తమ కార్యకర్తల గురించి చాలా తేలిక అయిన అభిప్రాయం నాయకత్వానికి ఉందనీ.

భారతదేశ పరిస్థితులతో తాను ముడివడి ఉన్నది గనుక మార్క్సిస్టుపార్టీ నాయకత్వ, మావో పిడివాదంతో, దుస్సాహసిక వీరికవాద ఎత్తుగడలతో విడివడి తనకు సంబంధంలేదని ప్రకటించుంది. అయితే ఇది ఏదో వ్యక్తిగత పార్టీ సిద్ధాంతాలూ, ఆచరణలు మాత్రమేనా?

మావో సహాయముకు అయన సహకారదేశంగురించి అంతా తప్పుడు తనకు అంటగా వేయడం పరిపాటిగా జరిగింది? మావోగారి పిడివాదం? దుస్సాహసిక విధానం. వీరికతత్వం కేవలం భారత దేశానికే పరిమితమా?

ఎందుకు మావో ముఠాపై వేరుపడి పోతుంది?

అంతర్జాతీయ దైనాన్వాదిని సమర్థించిన జపాన్ కమ్యూనిస్టుపార్టీ యిప్పుడు మావో ముఠాను ఎందుకు ఖండించుతాంది? ఉత్తర కొరియాపార్టీ, చైనాపార్టీపట్ల తన వైఖరిని, సమాలోచనా ఎందుకుమార్చుకుంది? ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమంలో మావో యిజం రానురాను ఒంటరిగా బహిష్కరిస్తున్నా రెందుచేత?

ఇంత క్రితం అయితే చైనా పార్టీలో అధికత్వం కల్గిన నాయకత్వం ప్రాచ్య దృష్టి కల్గిందని చెప్పేవుడు. కాని యిప్పుడు కాదనే వాదం ఆధిపత్యాన్నే పట్టుకొని చైనా పార్టీ ప్రపంచ విధానాన్ని అలవరచవలసిన కారణం ఏదీ కనబడదు.

మరి మార్క్సిస్టు పార్టీకి ఎందుకో గుడ్డి తనం? ఎందుకంటే చైనాపార్టీ ప్రపంచ విధానాన్ని అనుసరించే వారి చిత్తములతోనే మార్క్సిస్టు పార్టీలో అధికత్వం కల్గినవర్గం భారత కమ్యూనిస్టుపార్టీని రెండుగా చీల్చింది. అందుచే ఇప్పుడు చైనా విధానాలను తప్పు అని అంగీకరించడం అంటే పార్టీనిచీల్చడం కూడా తప్పే అని అంగీకరించవలసి ఉంటుంది.

భారత విప్లవం గురించి చైనాపార్టీ అనుసరించిన ఎత్తుగడ తప్పేనని ఈనాడు మార్క్సిస్టు పార్టీ ఎందుకు ఒప్పుకుంటుంటో తరచిచూస్తే, పుట్టుక పార్టీలో అధికత్వంగల నాయకత్వానికి చైనా వ్యతిరేకత అంటగట్టడం ఎంతవరకు సరియైనదన్న అంశాన్ని తేల్చడానికి తప్పక దోహదం చేస్తుంది.

చైనా సాంస్కృతిక విప్లవం, దానికి ప్రతీకగానున్న "నక్సల్‌బరీ" ఉద్యమం మార్క్సిస్టుపార్టీ నాయకత్వాన్ని మొదలంటా కదిలించి పారవేశాయి. ఈ పరిణామాల పర్యవసానాలకు భయపడే, మార్క్సిస్టు పార్టీ నాయకత్వం చైనా సాంస్కృతిక విప్లవం గురించి లేదా "నక్సల్‌బరీ" గురించి సూటిగా తర్కించలేదు.

ఈ సంఘటనలను అతిక్షుద్రమైన మూసి పెట్టే అంతర్జాతీయ కమ్యూనిస్టు వివాదంపై తన వైఖరిని అవలంబించకోవలసింది ఇది స్వపరిస్థితి వ్యాఖ్యానం. స్వీయపరాజయం తప్ప మరొకటికాదు.

శ్రీనగర్‌లోని ప్రసంగ పత్రాలపైన పారిస్ నాన్సీలో నవీన సంప్రదాయం పద్ధతిలో చిత్రంగా చూపించగల "ఎల్ ఎల్ లామియరోని ప్రారంభిస్తాడు.

ప్రజాజీవితాన్ని దుర్భరంచేసిన కాంగ్రెస్ దుష్టపాలన

కడపజిల్లా ఉప్పలపాడు బహిరంగ సభలో పార్లమెంటుసభ్యులు శ్రీ వై. ఈశ్వరరెడ్డి నిశిత విమర్శ

యస్, ఉప్పలపాడు అక్టోబరు 8

కడపజిల్లా బద్వేలుమండలంలోని తాలూకా సెంటరైన ఉప్పలపాడు గ్రామంలో కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన యీవారంరోజు బహిరంగ సభ జరిగింది. వెయ్యి మందికిపైగా ప్రజలు హాజరయ్యారు. జిల్లా ముఖ్యుడు వంటి కార్యకర్త శ్రీ వి. ఈశ్వరరెడ్డి సభకు అధ్యక్షత వహించారు.

కమ్యూనిస్టు పార్లమెంటు సభ్యులు శ్రీ వై. ఈశ్వరరెడ్డి ప్రసంగిస్తూ ఇలా అన్నారు.

20 సంవత్సరాల కాంగ్రెస్ కల్మషపాలనలో అష్టకష్టాల పాలైన ప్రజానీకం పైతన్యవంతమైన పలితంగా 1967 సార్వత్రిక ఎన్నికలలో అత్యధిక రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ పరాజయం పాలయింది. కాంగ్రేసేతర బహుళపంచన ప్రభుత్వాలు అవతరించాయి. ఉదాహరణకు బెంగాల్, కేరళ, కడితర రాష్ట్రాలలోని కాంగ్రేసేతర ప్రభుత్వాల పాలనలో ప్రజలు మునుపటికన్నా సౌకర్యాలు పొందుతున్నారు.

గతంలో పార్లమెంటులో ప్రతిపక్షాలు బలహీనంగావుండేవి. 1967 ఎన్నికల పర్యవసానంగా ప్రతిపక్షాలు బలపడ్డాయి. పార్లమెంటులో కాంగ్రెస్ సంఖ్యాబలం తగినంతగా తగ్గినట్లయింది. పాలక పక్షానికి ఇప్పుడు కేవలం 40 ఓట్లు మాత్రమే మెజారిటీ వుంది. ఈ మెజారిటీ ఎక్కువైనా పడిపోవచ్చు. ఇందిరాగాంధి ప్రభుత్వం పతనం చెందవచ్చు. ప్రతిపక్షాలలో ఎన్ని విభేదాలున్నప్పటికీ అజేయమైన ప్రజాశక్తి ఒత్తిడివల్ల కాంగ్రెసుకు వ్యతిరేకంగా మిశ్రమ మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేస్తాయి

మార్క్సిస్టుపార్టీవారు బహుళత విచ్ఛిన్న సమస్యలు కొనసాగుతూవుండినట్లయితే కేంద్రంలోనూ, ఆంధ్రలోనూ కాంగ్రెస్ గద్దె నధిష్ఠించి వుండెడివారు. ప్రజలు తాగ్రహంతో కాం